ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
5
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు
జిల్లా వార్తలు
సోమవారం 15 ఏప్రిల్ 2024



ఉష్ణోగ్రతలు

ప్రాంతం	గరిష్ఠం	కనిష్ఠం
నెల్లూరు	39.2	28.2
కావలి	36.0	25.0
కందుకూరు	37.0	26.0
ఆత్మకూరు	39.0	27.0
ఉదయగిరి	39.0	24.0

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం: సోమశిల పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా ఆదివారానికి ప్రాజె క్టులో 8.622 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. దిగువ ఉత్తర కాలువకు 320, డెల్టాకు 300, దక్షిణ కాలువకు 50 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు.

ఆయన గొప్పేంటో..?

అతనొక సాధారణ కాంట్రాక్టర్... చిన్న చిన్న పనులు చేసుకునే వాడు... ఆ వ్యక్తికి రూ.1400 కోట్లకు పైగా విలువ చేసే పనులు అప్పగించారు..! వినడానికి నమ్మశక్యంగా లేకపోయినా ఇది నిజం. పేదల ఇళ్ల నిర్మాణం పేరుతో ఈ కాంట్రాక్టర్‌కు భారీగా దోచిపెట్టేందుకు సిద్ధమయ్యారు. అయితే ఆ చిన్న కాంట్రాక్టర్‌కు అంత పెద్దమొత్తంలో పనులు ఎలా అప్పగించారయ్యా.. అని ఆరా తీస్తే తెరవెనుక వైసీపీ పెద్దలు, అఖిల భారత సర్వీసు అధికారులు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.



వెంకటేశ్వరపురం లేఅవుట్‌లో పునాదుల దశలోనే ఆగిపోయిన ఇళ్లు

- అనామక వ్యక్తికి 78 వేల ఇళ్లు అప్పగింత
- తూతూమంత్రంగా నిర్మాణం
- నెల్లూరులోనే రూ.120 కోట్ల చెల్లింపులు
- అధికారులకు బినామీగా ఆ కాంట్రాక్టర్..?
- ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు ఫండింగ్

నెల్లూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : అనంతపురం జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే కంపెనీకి 52 వేల ఇళ్ల నిర్మాణ బాధ్యతలను అప్పగించడంతో అది రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద దుమారాన్నే రేపింది. అయితే ఆ ఎమ్మెల్యేకు మించి ఇళ్లను అనంతసాగరం మండలానికి చెందిన కాంట్రాక్టర్‌కు అప్పగించడం గమనార్హం. ఇప్పటి వరకు ఆ కాంట్రాక్టర్ నిర్మించిన ఇళ్లను పరిశీలిస్తే అవినీతి ఏ స్థాయిలో జరిగిందో అర్థమవుతుంది. ఆ కాంట్రాక్టర్ నిర్మించిన ఇళ్లకు, చెల్లించిన బిల్లులకు అసలు పొంతనే లేదు. ఒక్క నెల్లూరు జిల్లాలోనే ఇప్పటి వరకు సుమారు రూ.120 కోట్లను సదరు కాంట్రాక్టర్‌కు చెల్లించినట్లు అధికారుల లెక్కలు చెబుతుండడం విశేషం.

ప్రజాధనం దోపిడీ

వడ్డించేవాడు మనవాడైతే బంతిలో ఏ మూల కూర్చున్నా ఒకటే.. అన్న సామెత హౌసింగ్ శాఖలో హవా ప్రదర్శిస్తున్న ఆ కాంట్రాక్టర్‌కు సరిపోతుంది. తిలాపాపం తలా పిడికెడు అన్నట్లుగా అధికారులు, వైసీపీ నేతలు, కాంట్రాక్టర్లు పేదల ఇళ్ల మాటున ప్రజాధనాన్ని దోచుకుతింటున్నారు. రూ. వందల కోట్ల ప్రజాధనాన్ని చెల్లిస్తున్నా పేదలకు మాత్రం సొంత ఇంటి కల నెరవేరేడం లేదు. జగనన్న లేఅవుట్లు అనేవి కాలనీలు కాదని, ఊళ్ల నిర్మాణం జరుగుతోందని స్వయంగా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు. కానీ జిల్లాలో ఎక్కడ ఊరు ఏర్పడిందో కూడా ఆయనే చెప్పాలి. జగనన్న కాలనీల్లో నిర్మిస్తున్న ఇళ్లల్లో పేదలు ఒక్కపూట కూడా నివాసం ఉండలేని విధంగా పరిస్థితులు ఉన్నాయి. లబ్ధిదారులు సొంతంగా నిర్మించుకున్న ఇళ్లు మినహాయిస్తే ఆప్షన్-3 కింద కాంట్రాక్టర్లు నిర్మిస్తున్న ఇళ్లు అవినీతికి కేరాఫ్‌గా నిలుస్తున్నాయి.

పూర్తయింది 21,695 ఇళ్లు మాత్రమే

జిల్లాలో మొత్తం 97,101 ఇళ్లను మంజూరు చేశారు. అందులో ఇప్పటి వరకు 9,092 ఇళ్లు అసలు ప్రారంభమే కాలేదు. 28,271 ఇళ్లు బేస్ స్థాయి కన్నా దిగువనే ఉండగా, మరో 19,255 ఇళ్లు బేస్ స్థాయిలో ఉన్నాయి. 6,323 ఇళ్లు రూఫ్ లెవల్‌లో, 12,399 ఇళ్లు రూఫ్ కాంక్రీట్ లెవల్‌లో ఉండగా 21,695 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. ఈ పూర్తయిన ఇళ్లలో దాదాపు 12 వేలకు పైగా ఇళ్లు సొంత స్థలాల్లో నిర్మించినవే ఉన్నాయి. అచ్చంగా జగనన్న లేఅవుట్లలో 63,135 ఇళ్లను మంజూరు చేయగా అందులో సుమారు 10 వేలు మాత్రమే నిర్మాణం జరిగినట్లు అధికారుల లెక్కల ద్వారా తెలుస్తోంది.

ఎన్నికలకు పేదల సొమ్ము

అనంతసాగరం మండలానికి చెందిన ఓ కాంట్రాక్టర్‌కు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 78 వేల ఇళ్లను అప్పగించారు. సదరు ఆ కాంట్రాక్టర్ మూడు పేర్లతో ఈ మొత్తం ఇళ్లను తీసుకున్నారు. ఒక్క నెల్లూరు జిల్లాలోనే 7,680 ఇళ్లను తీసుకున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇప్పటి వరకూ ఈ కాంట్రాక్టర్ జిల్లాలో వెయ్యి వరకు ఇళ్లను పూర్తి చేయగా, అందుకు సుమారు రూ.120 కోట్ల వరకు చెల్లింపులు చేశారు. సదరు కాంట్రాక్టర్ నెల్లూరు వెంకటేశ్వరపురంలో నిర్మించిన ఇళ్లను పరిశీలిస్తే.. చుట్టూ గోడలు నిర్మించి పూతలు వేసి పూర్తి చేసినట్లుగా చూపించారు. లోపల మాత్రం పూతలు, దళం వేయకుండా వదిలేశారు. కొన్ని ఇళ్లు అసలు పునాదులు కూడా దాటలేదు. అయినప్పటికీ ఆ కాంట్రాక్టర్‌కు రూ.వందల కోట్ల బిల్లులు చెల్లించారు. ఈ కాంట్రాక్టర్ వెనుక వైసీపీ పెద్దలు, ఉన్నతాధికారులు ఉన్నట్లు హౌసింగ్ శాఖలో ప్రచారం జరుగుతోంది. గతంలో హౌసింగ్ శాఖకు ఉన్నతాధికారిగా పనిచేసిన ఓ అధికారి కుటుంబ సభ్యులు జిల్లాకు చెందిన వారు కావడం, వారి ద్వారా సదరు ఉన్నతాధికారికి పరిచయం కావడంతో ఉన్నతస్థాయిలో సదరు కాంట్రాక్టర్‌కు పలుకుబడి పెరిగిందని చెప్పుకుంటున్నారు. అదే సమయంలో జిల్లాలోని కొందరు అధికారులకు కూడా ఆ కాంట్రాక్టర్ అన్ని అవసరాలు తీరుస్తున్నారని, ఈ కారణంగానే ఇళ్ల నాణ్యతను కూడా పరిశీలించకుండానే ఇష్టానుసారం బిల్లులు చెల్లిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఎన్నికల ప్రచారాలు జరుగుతుండడంతో ఆ కాంట్రాక్టర్ పలువురు వైసీపీ అభ్యర్థులకు ఎన్నికల ఫండ్ కూడా ఇస్తున్నట్లు చెప్పుకుంటున్నారు.



నెల్లూరు వెంకటేశ్వరపురం లేఅవుట్లో ప్లాస్టింగ్, దళం లేకుండా నిర్మించిన ఇల్లు

ఇళ్లు నిర్మించకనే బిల్లులు..

లేఅవుట్లలో పేదలకు ఇళ్లు నిర్మించి ఇచ్చేలా ప్రభుత్వం ఆప్షన్-3ను తీసుకొచ్చింది. దాదాపు సగం మందికిపైగా లబ్ధిదారులు ఈ ఆప్షన్‌ను ఎంచుకున్నారు. దీంతో హౌసింగ్ అధికారులు ఇళ్ల నిర్మాణ బాధ్యతలను కాంట్రాక్టర్లకు అప్పగించారు. సాధారణంగా కాంట్రాక్టర్లకు పనులు అప్పగించేటప్పుడు టెండర్లు పిలవాలి. కానీ ఇక్కడ అలా జరగలేదు. అధికారులు, వైసీపీ నేతలు ఎంచుకున్న వారే కాంట్రాక్టర్లు అయ్యారు. జిల్లాలో సుమారు 30 వేల ఇళ్లను 180 మంది కాంట్రాక్టర్లకు అప్పగించారు. లబ్ధిదారుడికి చెల్లించే రూ.1.80 లక్షలను ఆ కాంట్రాక్టర్‌కు చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలతో ఇళ్లు నిర్మించడం కష్టమని కాంట్రాక్టర్లు అడ్డం వేసి లబ్ధిదారుల నుంచి అదనంగా రూ.35 వేల నుంచి రూ.50 వేల వరకు వసూలు చేశారు. ఇలా మూడేళ్లలో ఈ కాంట్రాక్టర్లు నిర్మించిన ఇళ్లు ఎన్నయ్యా అంటే.. ఆరు వేలు కూడా లేవు. ఇప్పటి వరకూ జిల్లాలో పేదల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రూ.767 కోట్లను చెల్లించగా, అందులో మెజారిటీ పేమెంట్‌ను కాంట్రాక్టర్లకు చెల్లించారు. చాలా చోట్ల ఇళ్లను పూర్తిగా నిర్మించకుండానే కాంట్రాక్టర్లు పూర్తి బిల్లులు తీసేసుకున్నారు. పైకి ఇళ్లు పూర్తి చేసినట్లు చూపించి లోపల కనీసం దళం కూడా వేయకుండా వదిలేశారు. ఈ ఇళ్లలో పేదలు ఎలా నివాసం ఉండాలో అధికారులే సమాధానం చెప్పాలి.



నెల్లూరు వీఆర్సీ కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ హరినారాయణన్, తదితరులు

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

- కలెక్టర్ హరినారాయణన్

నెల్లూరు (వీఆర్సీ) ఏప్రిల్ 14: అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని, ఆయన ఆశయ సాధన కోసం జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నదని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం నెల్లూరు వీఆర్సీ కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ సమాన హక్కులు కలిగి ఉండాలని సంకల్పించిన అంబేడ్కర్ దేశప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ప్రపంచ దేశాల్లో దేశఖ్యాతిని ఇనుమడింపజేసేలా రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మేధావి అని కొనియాడారు. స్వాతంత్ర్యం వచ్చాక దేశప్రజలంతా అన్ని హక్కులతో స్వేచ్ఛగా జీవించడానికి ప్రధాన కారణం అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగమేనని ఆయన తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా కుల,మత, జాతి, లింగవివక్ష లేకుండా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించిన గొప్ప దార్శనీకుడు అంబేడ్కర్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్వో ఎస్ లవన్న, ఐటీడీఏ పీవో డాక్టర్ రాణి మందా, సోషల్ వెల్ఫేర్ డీడీ రమేష్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, హౌసింగ్ పీడీ నాగరాజు, మైక్రోఇరిగేషన్ పీడీ శ్రీనివాసులు బలసాని, ఐసీడీఎస్ పీడీ హేనాసుజన్, సమాచార శాఖ డీడీ సదారావు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు ఆర్భాటంగా ఆసరా చెక్కులు పంపిణీ చేశారు. నెలలు గడుస్తున్నా ఇప్పటికీ మహిళల ఖాతాల్లో మాత్రం నగదు జమకాలేదు. కులం, మతం, ప్రాంతం చూడం.. అని ఘనంగా చెప్పుకునే సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆసరా నగదు జమ విషయంలో కులాలవారీ వివక్షకు తెరలేపారనే ఆగ్రహం వ్యక్తమవుతోంది. అందరికులం పేదకులమే అయినా, ఇక్కడ కూడా వివక్ష చూపటం తగునా? అని మహిళలు ప్రశ్నిస్తున్నారు.

ఆర్భాటమే.. 'ఆసరా' ఏదీ ?

- చెక్కులు ఇచ్చారు.. నగదు మరిచారు !
- నెలలు గడుస్తున్నా నేటికీ జమకాని డబ్బు
- సొమ్ముల పంపిణీలోనూ వివక్ష

కందుకూరు, ఏప్రిల్ 14 : పొదుపు గ్రూపుల రుణాలను మాఫీ చేస్తున్నట్లు గత ఎన్నికల ముందు ప్రకటించిన సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక రుణ బకాయిలు మీరు చెల్లిస్తే ఆ మొత్తాన్ని విడతల వారీగా మహిళల ఖాతాలకు జమచేస్తానని మాటమార్చారు. రుణ బకాయిలను వైఎస్ఆర్ ఆసరా పేరుతో నాలుగు విడతలుగా మహిళల ఖాతాలకు జమచేస్తున్న విషయం తెలిసిందే.ఈ ఏడాది ప్రారంభం నుంచి నాల్గవ విడత బకాయిల చెక్కులను ఆర్భాటంగా అన్నీ మండల కేంద్రాలలో బహిరంగ సభలు ఏర్పాటుచేసి పంపిణీ చేశారు.ఈ బహిరంగ సభల నిర్వహణ కోసం ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు చేయటమే గాక పొదుపు గ్రూపుల్లోని వేలాదిమంది మహిళలు వ్యయప్రయాసల కోర్చి చెక్కుల పంపిణీకి హాజరయ్యారు. అయితే అప్పటినుంచి నగదు కోసం పొదుపు గ్రూపు మహిళలు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం కనిపించటం లేదు. బ్యాంకు ఖాతాలకు నగదు జమకాలేదని బ్యాంకర్లు చెబుతుండగా, వీవోఏలను సంప్రదించాలని మండల స్థాయి వెలుగు అధికారులు, మా పరిధిలో ఏమీ లేదని వీవోఏలు సమాధానమిస్తుండటం గమనార్హం.

జమ కావాల్సింది రూ. 54 కోట్లుపైనే..

కందుకూరు నియోజక వర్గంలోని ఐదు మండలాలు, మున్సిపాలిటీలో కలిపి పొదుపు గ్రూపుల మహిళలకు నాలుగవ విడత ఆసరా కింద రూ.54 కోట్లకు పైగా మహిళల ఖాతాలకు జమకావాల్సి ఉండగా నేటికీ రూ. 30 కోట్లకు పైగా పెండింగ్ ఉన్నట్లు ఓ అధికారి ధ్రువీకరించారు. కేవలం కందుకూరు నియోజకవర్గంలోనే కాదు జిల్లావ్యాప్తంగా, ఇంకా చెప్పాలంటే రాష్ట్రవ్యాప్తంగా ఈ సమస్య ఉందని ఆ అధికారి వివరించారు. చెక్కుల పంపిణీ అయితే జరిగింది కానీ అందుకనుగుణంగా నగదు విడుదల కాలేదని, విడతల వారీగా నగదు విడుదల అవుతున్నదని, వచ్చిన నగదును వచ్చినట్లు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జమచేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. మొదట ఎస్సీ సామాజికవర్గంలోని గ్రూపులకు, ఆ తర్వాత ఎస్టీ సామాజికవర్గంలోని పొదుపు గ్రూపుల మహిళలకు ఆసరా నగదు జమచేయాలని ఉన్నతాధికారులు మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. దీంతో అందుకనుగుణంగా జమ చేశామని ఆ అధికారి చెప్పటం విశేషం. ఎస్సీ, ఎస్టీ పొదుపు గ్రూపులకుమాత్రం చాలావరకు నగదు జమలు అయ్యాయని కొన్ని మండలాల్లో కొంతమేర బీసీ సామాజికవర్గంలోని పొదుపు గ్రూపులకు కూడా ఆసరా నాల్గవ విడత నగదు జమ అయ్యిందని చెబుతున్నారు. ఇప్పటివరకు జనరల్ కేటగిరిలోని పొదుపు గ్రూపుల మహిళలకు ఆసరా సహాయం ఒక్క రూపాయి కూడా జమ కాకపోగా బీసీ, మైనారిటీ వర్గాల వారికి కూడా పాక్షికంగానే నగదు జమ అయ్యాయి. బ్యాంకులకు నగదే రాలేదని బ్యాంకు అధికారులు చెబుతుండగా బ్యాంకులకు నగదు పంపించామని అయితే మార్చి నెలాఖరు కావటంతో వారు మహిళల ఖాతాలకు జమచేయనందున సమస్య ఉత్పన్నమైందని, త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని డీఆర్‌డీఏ, వెలుగు అధికారులు చెబుతున్నారు. అయితే ఆసరా నగదును విడతల వారీగా కులాలవారీ ప్రయారిటీలో జమ చేయాలని ఉన్నతాధి కారుల నుంచి మౌఖిక ఆదేశాలు రావటాన్ని బట్టి ప్రభుత్వం పూర్తి స్థాయిలో నగదు విడుదల చేయలేదని అర్థమవుతున్నది. ఈ పరిస్థితుల్లో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున అసలు నగదు విడుదల అవుతుందా.. తమఖాతాలకు జమ అవుతుందా ? అన్న ఆందోళన పొదుపు గ్రూపుల మహిళల్లో వ్యక్తమ వుతోంది. పొదుపు గ్రూపులలో చేరేది కులం, మతం ఏదైనా నిరుపేదలు, దిగువ మధ్య తరగతి వారేనని, అలాంటప్పుడు ఈ వివక్ష ఏమిటని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



లింగసముద్రంలో పొదుపు మహిళలకు ఆసరా చెక్కు పంపిణీ చేస్తున్న కందుకూరు ఎమ్మెల్యే మహీధరరెడ్డి(ఫైల్)

చదువు చెబుతున్నారా.. బాతాఖానీ చేస్తున్నారా ?

- ప్రభుత్వ జూ.కళాశాల లెక్చరర్లపై తల్లిదండ్రుల ఆగ్రహం
- జూ. ఇంటర్‌లో 43 మందికిగాను ఒక్కరే పాస్
- నాడు ఎంతో మంచి పేరు... నేడు హీనస్థితి

చేజర్ల, ఏప్రిల్ 14 : మండల కేంద్రమైన చేజర్లలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి సుమారు 20 సంవత్సరాలు అయింది. ప్రారంభించిన కొత్తల్లో ఈ కళాశాల అంటే చుట్టుపక్కల మండలాల్లో ఎంతో మంచి పేరుండేది. ఇంటర్ ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించింది. ఒకరిద్దరు విద్యార్థులు స్టేట్ ర్యాంకు కూడా సాధించారు. ఇదంతా గతం. ప్రస్తుతం ఈ కళాశాల అంటేనే విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు నిదర్శనం... మూడు రోజుల క్రితం విడుదలైన ఇంటర్ ఫలితాలే.

ఒక్కరే పాస్

ఈ ఏడాది కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 45 మంది పరీక్ష రాయగా, ఒక్కరంటే ఒక్కరే ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 27 మంది విద్యార్థులకుగానూ 13మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది కొంతవరకు ఉత్తీర్ణతశాతం పెరిగినా, కరోనా సమయంలో ఒక్కరు కూడా ఉత్తీర్ణత కాలేదు. ప్రస్తుతం కొంతమేర అయినా ఉత్తీర్ణత సాధిస్తారని ఆశించినా మళ్లీ అవే ఫలితాలు రావడంతో లెక్చరర్లపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అసలేం చేస్తున్నారు...?

అసలు కళాశాలలో పిల్లలకు అధ్యాపకులు చదువు చెబుతున్నారా ? లేక రోజూ వచ్చి బాతాఖానీ చేసుకు పోతున్నారా ? అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. తమ పిల్లలను ప్రైవేటు కళాశాలలో చదివించే స్థోమత లేక, దాతల సహాయంతో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేస్తే ఒక్క పూట అన్నం ఖర్చైనా తగ్గుతుందని ప్రభుత్వ కళాశాలకు పంపిస్తున్నామని, అయితే ఈ ఫలితాలు చూసి చదువులు మాన్పించుకోవాలని అనిపిస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కళాశాల మండల కేంద్రానికి దూరంగా ఉండడం, అదీ కాక కళాశాలపై అజమాయిషీ కొరవడంతో విద్యార్థులు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇకనైనా అధ్యాపకులు సరిగా బోధన చేసేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని, మెరుగైన ఫలితాలు సాధించాలే చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



చేజర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల

రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా చంద్రబాబును సీఎం చేయాలి : వీపీఆర్

కావలి, ఏప్రిల్ 14: మేధావులైన అధ్యాపకులు, ఉపాధ్యాయులు రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నారా చంద్రబాబు నాయుడుని సీఎం చేయాలని ఎన్డీయే కూటమి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. పట్టణంలోని బృందావనం హౌసింగ్ కాలనీ కల్యాణ మండపంలో ఆదివారం సాయంత్రం కావలి, ఉదయగిరి నియోజక వర్గాల ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల కరస్పాండెంట్లు, అధ్యాపకులు, ఉపాధ్యాయులతో టీడీపీ నేతలు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. వాటిలో కొన్నింటిని టీడీపీ అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని నాయకులు తెలిపారు. సమావేశంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన నేపథ్యంలో వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్తు ఏమవుతుందో గుర్తించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే, సమాజ హితంకోరే ఉపాధ్యాయులు, అధ్యాపకులు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేసి చంద్రబాబు లాంటి విజన్ ఉన్న నేతను సీఎంగా చేసుకోవాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలన్నా, యువతకు ఉపాధి రావాలన్నా టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో కావలి, ఉదయగిరి టీడీపీ కూటమి అభ్యర్థులు కావ్య క్రిష్ణారెడ్డి, కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భరత్‌కుమార్, విద్యాసంస్థల ప్రతినిధులు విజయభాస్కర్‌రెడ్డి, విజయకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

రెండు బైక్‌ల ఢీ ముగ్గురు బేల్దారి కూలీల మృతి

పనులకు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం • మృతులంతా శ్రీకాకుళం జిల్లావాసులు

నెల్లూరు(క్రైం), ఏప్రిల్ 14: నెల్లూరు నగర శివారు ప్రాంతమైన కొత్తూరు ఫైరింగ్ రేంజ్ సమీపంలో ఆదివారం సాయంత్రం రెండు బైక్‌లు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు బేల్దారి కూలీలు మృతి చెందారు. సౌత్‌ట్రాఫిక్ పోలీసుల కథనం మేరకు, నెల్లూరు ఉమ్మారెడ్డిగుంట ప్రాంతానికి చెందిన కే రామయ్య(44), కే తమిటయ్య(60), ఎం సిమయ్య (42)లు బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం ఉదయం పొదలకూరుకి పనుల కోసం వెళ్లారు. పనులు ముగించుకొని ముగ్గురు ఒకే బైక్‌పై సాయంత్రం నెల్లూరుకి బయలుదేరారు. శివారు ప్రాంతమైన కొత్తూరు ఫైరింగ్ రేంజ్ సమీపానికి చేరుకునేసరికి నెల్లూరు నుంచి పొదలకూరు వైపు వేగంగా వెళ్తున్న బుల్లెట్ బైక్ ఢీకొంది. దీంతో అదుపు తప్పడంతో బైక్‌పై ఉన్న ఆ ముగ్గురు రోడ్డుపై పడ్డారు. సంఘటనా స్థలంలోనే రామయ్య మృతిచెందాడు. తీవ్రగాయాలైన మిగతా ఇద్దరిని స్థానికులు 108 సిబ్బంది సాయంతో చికిత్స నిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కొద్దిసేపటికే తమిటయ్య, సిమయ్యలు కూడా మృతిచెందారు. విషయం తెలుసుకున్న మృతుల కుటుంబసభ్యులు వైద్యశాలకు చేరుకొని కన్నీరుమున్నీరయ్యారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న సౌత్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రోశయ్య, ఎస్ఐ కిశోర్‌బాబులు వైద్యశాలకు చేరుకొని మృతదేహాలను పరిశీలించారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.

మృతులంతా శ్రీకాకుళం జిల్లావారే..

శ్రీకాకుళంజిల్లా టెక్కలికి చెందిన రామయ్య, తులసమ్మ దంపతులు. వారికి లక్ష్మీనారాయణ, గణేష్, కిరణ్‌కుమార్‌లు సంతానం. బేల్దారి పనుల నిమిత్తం రామయ్య రెండేళ్ల క్రితం నెల్లూరుకు వచ్చారు. శ్రీకాకుళం జిల్లా జనుమూరుకు చెందిన సిమయ్య, కృష్ణవేణి దంతులు. వారి కుమార్తె రాజేశ్వరి, ఆయన 15 ఏళ్ల క్రితం పనుల కోసం నెల్లూరు వచ్చారు. శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస మండలం చిట్టవలసకు చెందిన తవిటయ్య, రాజమ్మ దంపతులు. వారి కుమార్తె లక్ష్మి. ఆయన 12 ఏళ్ల క్రితం పనుల కోసం ఇక్కడికి వచ్చారు. ఈ ముగ్గురు నెల్లూరు ఉమ్మారెడ్డిగుంటలో నివాసం ఉంటున్నారు. బేల్దారి పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఈ ముగ్గురు మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు చూసి అక్కడున్నవారంతా కన్నీంటి పర్యంతమయ్యారు.



ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ మృతి చెందిన సిమయ్య, తమిటయ్య



ప్రమాదస్థలంలో తిరుపతయ్య మృతదేహం

శ్రీరామనవమి ఉత్సవాల ప్రారంభం

కొండాపురం: మండలంలోని పలుగ్రామాల్లో శ్రీరామనవమి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. భీమవరప్పాడులో వెలసి ఉన్న సీతారామచంద్రుని ఆలయంలో ఐదు రోజులపాటు జరిగే ఉత్సవాలకు అంకురార్పణ జరిగింది. వివిధ పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. సీతారాముల ఉత్సవ విగ్రహాలకు సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు.

అల్లూరు : అల్లూరుపేటలో ఉన్న సీతాలక్ష్మణ హనుమత్ సమేత కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ధ్వజారోహణం నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవతో ప్రారంభమై కార్యక్రమాలు ధ్వజారోహణం, శేషవాహన సేవ, రాత్రికి హంస వాహనసేవతో ముగిశాయి.

అంబేడ్కర్ జయంతి ర్యాలీలో ఉద్రిక్తత

● అడ్డుకున్న పోలీసులు, ప్రతిఘటించిన దళిత వర్గాలు



డీఎస్పీ కార్యాలయం ఎదుట ట్రంకురోడ్డుపై వాదులాడుకుంటున్న దళిత వర్గాల నేతలు, పోలీసులు

కావలి, ఏప్రిల్ 14: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని కావలి పట్టణం న్యూ అంబేడ్కర్ నగర్ వాసులు ఆదివారం సాయంత్రం పట్టణంలో తలపెట్టిన ర్యాలీ వివాదాలతో ఉద్రిక్తతకు దారి తీసింది. వివరాల మేరకు.. ర్యాలీ నిర్వహణ కోసం ముందుగా నిర్వాహకులు పోలీసుల అనుమతి కోరగా ఎన్నికల కోడ్ ఉన్నందున డీజే మైక్‌లతో అనుమతులు ఇవ్వలేమని పోలీసులు చెప్పారు. దీంతో వారు అంబేడ్కర్ జయంతి ర్యాలీలకు కూడా పోలీసుల అనుమతి ఏమిటంటూ డీజే మైక్‌లతో ర్యాలీని ప్రారంభించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ర్యాలీని అడ్డుకోవడంతో నిర్వాహకులు ఎదురుదిరిగారు. దీంతో డీఎస్పీ, సీఐలు తదితరులు ఘటనాస్థలికి చేరుకుని పోలీస్ 30 యాక్ట్ అమలులో ఉన్నందున అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు చేయకూడదని హెచ్చరించారు. దానికి దళిత నేతలు సమ్మతించకుండా వారితో ప్రతిఘటించే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు ఆ ర్యాలీకి నాయకత్వం వహించే కొందరు నేతలను డీఎస్పీ కార్యాలయానికి తరలించారు. దీంతో అంబేడ్కర్‌నగర్ వాసులతో పాటు పలువురు దళిత సంఘాల నేతలు డీఎస్పీ కార్యాలయం వద్దకు చేరుకుని రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టడంతో ట్రాఫిక్ స్తంభించింది. దీంతో డీఎస్పీ కార్యాలయం వద్ద దళిత నేతలకు, పోలీస్ అధికారుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదం జరిగి ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ సమస్య ఎలాంటి పరిస్థితికి దారితీస్తుందోనని భావించిన పోలీసులు ఒక మెట్టు దిగి సర్దుబాటు చర్యలకు వచ్చి దళిత నేతలతో మాట్లాడి స్టేషన్‌కు తీసుకువచ్చిన వారిని వదిలివేయటంతో సమస్య సద్దుమణిగింది. అనంతరం డీఎస్పీ ఎం.వెంకటరమణ, సీఐలతో కలిసి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందున పోలీస్ 30 యాక్ట్ అమలులో ఉందని, అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు చేయకూడదని చెప్పామన్నారు. దానిని అతిక్రమించి ర్యాలీ చేపట్టగా దానిని అడ్డుకున్నందుకు ఆందోళన చేశారన్నారు. వీడియోల ద్వారా ఆందోళనకు కాకులైన వారినందరిని గుర్తించామని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

ఆర్టీసీ బస్సులో మహిళ మృతి



అదురుపల్లి వద్ద బస్సులోనే మృతి చెందిన మహిళ

చేజర్ల, ఏప్రిల్ 14: కలువాయికి చెందిన అద్దంకి సుబ్బమ్మ (64) పొదలకూరు నుంచి స్వంత గ్రామానికి బస్సులో వెళ్తూ అదురుపల్లి వద్ద ఆదివారం సాయంత్రం తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందింది. కొన్నిరోజుల కిందట సుబ్బమ్మ పొదలకూరు మండలం అమ్మవారిపాళెంలోని కుమార్తె వద్దకు వెళ్లింది. తిరుగు ప్రయాణమై పొదలకూరు వద్ద నెల్లూరు నుంచి కలువాయికి వస్తున్న బస్సులో ఎక్కింది. అదురుపల్లి వద్దకు వచ్చే సరికి ఈ సంఘటన చోటుకుంది. తోటి ప్రయాణికులు 108కి సమాచారం ఇచ్చారు. వారు సంఘటనా స్థలానికి చేరుకుని వృద్ధురాలిని పరీక్షించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ ఎన్.ప్రభాకర్ ఈ మేరకు కేసు నమోదు చేశారు.

47 మద్యం సీసాల స్వాధీనం



మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్న సెబ్ అధికారులు

తోటపల్లిగూడూరు, ఏప్రిల్ 14 : మండలంలోని వెంకన్నపాలెం గ్రామానికి చెందిన బల్లం సురేష్ వద్ద 47 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ ఎస్ శ్రీనివాసులు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్రమంగా మద్యం తరలించినా, అమ్మినా, నిల్వ ఉంచినా తమ దృష్టికి తీసుకురావాలని, అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. 94409 02526 నెంబరుకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

నగదు, మద్యం పట్టివేత

నెల్లూరు(క్రైం), ఏప్రిల్ 14: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో నిరంతరం పోలీసు తనిఖీలు జరుగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఆదివారం జరిపిన తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న నగదు, మద్యం వివరాలను పోలీసు కార్యాలయం ఓ ప్రకటనలో వెల్లడించింది. తగిన రసీదులు లేకుండా వీవీ పాలెం పోలీసు స్టేషన్ పరిధిలో తరలిస్తున్న రూ.63,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. వింజమూరు పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 20 బాటిళ్ల మద్యం, బాలాజీనగర్ పరిధిలో 10, నెల్లూరు రూరల్ పరిధిలో 12, కోవూరులో 16, కొండాపురంలో 13, రాపూరులో 20, కందుకూరులో 6, ఉలవపాడులో 12 బాటిళ్ల స్వాధీనం చేసుకోగా సెబ్ పోలీసులు 118 బాటిళ్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు.

జనావాసాల్లోకి చుక్కల దుప్పి



సమీద్ చేతికి చిక్కిన చుక్కల దుప్పి

ఉదయగిరి రూరల్, ఏప్రిల్ 14: స్థానిక దిలావర్ భాయ్ వీధిలోకి ఆదివారం సమీప అటవీ ప్రాంతం నుంచి ఓ చుక్కల దుప్పి తాగునీటి కోసం వచ్చింది. గమనించిన వీధికుక్కలు దాన్ని వెంబడించి దాడి చేసేందుకు యత్నించాయి. అక్కడే ఉన్న స్థానికులు సమీద్, మరికొందరు యువకులు కుక్కలబారి నుంచి దుప్పిని రక్షించారు. అనంతరం దాన్ని స్థానిక అటవీ శాఖ కార్యాలయానికి తీసుకెళ్లి అధికారులకు అప్పగించారు. వారు దుర్గంపల్లి అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు. రెండేళ్లుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులతో నీరు కరువై వన్యప్రాణులు గ్రామాల్లోకి వస్తున్నాయని, అధికారులు అడవుల్లో నీటి ఏర్పాట్లు చేయాలని పలువురు కోరుతున్నారు.

తేనెటీగల దాడి: ఇద్దరికి గాయాలు

దుత్తలూరు (ఉదయగిరి రూరల్), ఏప్రిల్ 14: నందిపాడులో ఆదివారం ఇద్దరు వ్యక్తులపై తేనెటీగలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. గ్రామానికి చెందిన కె.వెంకటేశ్వర్లు, ఎన్.తరుణ్‌లు తమ పొలంలోని వ్యవసాయ పంపుసెట్ స్టార్టర్ స్విచ్ వేసేందుకు వెళ్లారు. ఈ సమయంలో అక్కడే ఉన్న తేనెటీగలు ఒక్కసారిగా వారిని చుట్టుముట్టి దాడి చేశాయి. స్థానికులు గమనించి వారిని చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

హిందు, ముస్లిం ఐక్యత అవసరం : విఠపు

నెల్లూరు (వైద్యం), ఏప్రిల్ 14 : నేటి సమాజంలో హిందు. ముస్లింల ఐక్యత అవసరం ఎంతో ఉందని మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం అభిప్రాయపడ్డారు. ఆదివారం నెల్లూరులోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో అవాజ్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ సిరాజ్ అధ్యక్షతన ఈద్ మిలాప్ కార్యక్రమం జరిగింది. విఠపు మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలపై గొడవ పెట్టేందుకు కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని, వాటిని ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. అనంతరం రంజాన్ ప్రత్యేక సంచిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఖాజారసూల్, అవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	144
లేయర్ లైవ్	98
స్కిన్ చికెన్	254
స్కిన్‌లెస్	282
లేయర్	167

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ. 6846
వెండి కిలో ధర	రూ. 85,400
వెండి ఒక గ్రాము	రూ. 87.40

అప్పుల బాధతో
వ్యాపారి ఆత్మహత్య

నెల్లూరురూరల్, ఏప్రిల్ 14 : అప్పుల బాధ తాళలేక ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డట్లు ఆదివారం వెలుగులోకి వచ్చింది. నెల్లూరు రూరల్ పోలీసుల సమాచారం మేరకు... నగరంలోని చింతారెడ్డిపాళెంలో నివసించే అక్కన సుధీర్ (33) నూనె వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వ్యాపారం కోసం చేసిన అప్పులు తీర్చలేక పోవడం, తద్వారా పెరుగుతున్న వడ్డీలకు కొత్తగా అప్పులు చేయడంతో మానసిక ఒత్తిడికిలోనై శనివారం బలవన్మరణానికి పాల్పడ్డాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్‌కు తరలించామని, కేసు నమోదు చేస్తున్నట్లు సీఐ మారుతీకృష్ణ తెలిపారు. సుధీర్‌కు భార్య, కుమారుడు ఉన్నారు.


సూక్ష్మ పోషకాల ఊసేది ?

నాలుగేళ్లుగా పంపిణీ చేయని ప్రభుత్వం ● రైతులపై అదనపు భారం

నెల్లూరు(వ్యవసాయం), ఏప్రిల్ 14: మొక్కల పెరుగుదలకు ప్రధాన పోషకాలతోపాటు జింకు, జిప్సం, బోరాన్ వంటి సూక్ష్మ పోషకాల అవసరం ఎంతో ఉంది. గత ప్రభుత్వం ఈసూక్ష్మ పోషకాలను చిన్న, సన్నకారు రైతులకు సబ్సిడీతో అందించేది. అయితే నాలుగేళ్లుగా వీటి పంపిణీని ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. అసలే పెట్టుబడులు ఎక్కువై వ్యయప్రయాసలకు గురవుతున్న రైతులకు ఇది అదనపు భారంగా మారింది. రైతు ప్రభుత్వమని చెప్పుకుంటున్న పాలకులు దీనికి ఏం సమాధానం చెబుతారంటూ అన్నదాతలు ప్రశ్నిస్తున్నారు.

● **సూక్ష్మ పోషకాలు ఎంతో అవసరం**

ప్రతి మొక్క తన జీవిత చక్రాన్ని పూర్తి చేసుకోవడానికి 19 మూలకాలను ఆహారంగా తీసుకుంటుంది. కొన్ని పోషకాలను ఎక్కువ మోతాదు లోనూ, కొన్ని పోషకాలను తక్కువ మోతాదులోనూ వినియోగించుకుంటుంది. తక్కువ మోతాదులో తీసుకునే పోషకాలను సూక్ష్మ పోషకాలు అంటారు.



జింకు సల్ఫేట్

జింకు, ఇనుము, రాగి, మాంగనీసు, బోరాన్, మాలిబ్డినం, క్లోరిన్, సోడియం, వెనిడి యం, సిలికాన్ వంటివి సూక్ష్మ పరిమాణంలో మొక్కలకు అవసరమవు తాయి. ఇవి మొక్క పెరుగుదలతోపాటు దిగుబడుల్లో కూడా ప్రధాన పాత్ర పోషిస్తాయి. వీటి లోపం ఏర్పడినప్పుడే దిగుబడులు కూడా తగ్గుతాయి. కాగా జిల్లాలో జింకు, బోరాన్ లోపాల ఉన్న భూములే ఎక్కువగా ఉన్నట్లు వ్యవ సాయం అధికారులు గుర్తించారు. అలాగే క్షారగుణం ఉన్న నేలలను బాగు చేసేందుకు, వేరుశనగ పైరుకు జిప్సంను వాడతారు. ఈ మూడు రకాల సూక్ష్మపోషకాలను రాష్ట్ర ప్రభుత్వం నూరుశాతం సబ్సిడీతో చిన్న, సన్నకారు రైతులకు ఉచితంగా అందించేది. అయితే 2018-19లో నూరు శాతం సబ్సిడీతో అందించిన ప్రభుత్వం, 2019-20లో మాత్రం ఎస్సీ, ఎస్టీలకు 90శాతం, మిగిలిన వారికి 70శాతం సబ్సిడీతో అందించింది. అది కూడా మొక్కుబడిగానే అందజేసింది. 2020 నుంచి కనీసం ఒక్క కేజీ కూడా అంద చేయలేదు.

● **రైతులపై భారం**

సాధారణంగా జింకు లోపం ఉన్న వరిపైరుకు ఎకరాకు 20కిలో గ్రాములు, ఇతర పైర్లకు ఎకరాకి 10 కిలోగ్రాముల చొప్పున జింకు సల్ఫేట్ వేస్తారు. ఇలా మూడు పైర్లకు ఒకసారి లేదా మూడేళ్లకొకసారి వేయాలి. ఇక బోరాన్ లోపం ఉంటే ఎకరాకు కిలో గ్రాము బోరాక్స్‌ను ఆఖరి దుక్కులో వేస్తారు. నల్లచవుడు(క్షారనేలలు) లక్షణాలు కలిగిన ఉన్న పొలంలో ఎకరాకి దాదాపు 200 కిలోల జిప్సం వేసి దున్నుతారు. అంతేకాక వేరుశనగలో జిప్సం వాడకం ఎంతో ముఖ్యం. తాలు గింజలు లేకుండా కాయ ఊరడానికి, నూనెశాతం పెరగడానికి ఎకరాకి దాదాపు 200కిలోల జిప్సం వాడకం తప్పనిసరి. ఇదంతా రైతులపై అదనంగా పడుతున్న పెట్టుబడి ఖర్చులు. గత ప్రభుత్వం దాదాపు రెండున్నర హెక్టార్ల వరకు చిన్న, సన్నకారు రైతులకు సబ్సిడీతో వీటిని ఇచ్చేది. ఒక్కోసారి వంద శాతం సబ్సిడీ కూడా ఇవ్వడంతో వారికి ఎంతో ఉపశమనంగా ఉండేది. అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చాక వాటి ఊసే మరిచింది.



జిప్సం

పంపిణీ ఇలా..

టీడీపీ హయాంలో 2018-19 ఖరీఫ్‌లో మొత్తం 6554.44 మెట్రిక్ టన్నులు, రబీలో 4316.544 మెట్రిక్ టన్నులు పంపిణీ చేసింది. వందశాతం సబ్సిడీతో రైతులకు వీటిని అందచేసింది. అయితే 2019-20 ఖరీఫ్‌లో నామమాత్రంగా 1560.49 మెట్రిక్ టన్నులు, రబీలో 226.75 మెట్రిక్ టన్నుల జిప్సం మాత్రమే పంపిణీ చేసింది. 2020-21 నుంచి వాటి పంపిణీని ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది.



సంగమేశ్వరుడికి కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

కనుల పండువగా సంగమేశ్వరుడి కల్యాణం



పెన్నా జలాలతో స్వామి, అమ్మవార్లకు నిర్వహిస్తున్న పుణ్యకాల తీర్థవాది

సంగం, ఏప్రిల్ 14: బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం సంగమేశ్వరస్వామి కల్యాణం వైభవంగా జరిగింది. ఆనవాయితీ ప్రకారం తరుణవాయి గ్రామస్థులు స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలతో పాటు మంగళ సూత్రం, కల్యాణ సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ కామాక్షిదేవి, సంగమేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను కల్యాణ మండపంలోకి చేర్చి వధువరులుగా అలంకరించి గజ పూలపూలమాలలతో అలంకరించారు. అనంతరం వేదపండితులు మంగళ వాయిద్యాలు, వేద మంత్రోశ్చరణల నడుమ కన్నుల పండువగా కల్యాణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కల్యాణం తిలకించి మొక్కులు తీర్చుకున్నారు. కల్యాణనంతరం స్వామి, అమ్మవార్లకు భక్తులు వారి శక్తి కొలది కానుకలను సదివింపులుగా అందచేశారు. కార్యక్రమానికి తరుణవాయి గ్రామస్థులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. కల్యాణనంతరం స్వామి, అమ్మవార్లను గజవాహనంపై ఉంచి పురవీధుల్లో గ్రామోత్సవం చేపట్టారు. చివరిగా స్వామి, అమ్మవార్ల ఉత్సవాన్ని పెన్నానది జలాల వద్దకు తీసుకెళ్లి మేష సంక్రమణ పుణ్యకాల తీర్థవాది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఓటమి ఖాయం కావడంతోనే గులకరాయి డ్రామా!

● టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి

నెల్లూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : రానున్న ఎన్నికల్లో ఓటమి ఖాయం కావడంతోనే వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గులకరాయి డ్రామాకు తెరలేపారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం నెల్లూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్‌రెడ్డిపై దాడిని తాము ఖండిస్తున్నా మని, కానీ డ్రామాలను కాదని స్పష్టం చేశారు. మంత్రులు, వైసీపీ నేతలు ఇది చంద్రబాబు కుట్ర అంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. చేతనైతే దాడి చేసిన వారిని పట్టుకొని చర్యలు తీసుకోవాలని హితవుపలికారు. సీఎంపై దాడి జరుగుతుంటే డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్, చీఫ్ సెక్రటరీ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి జనంలోకి వెళ్లి ఈ ఐదేళ్లలో ఏం చేశారో చెప్పకుండా ఈ గులకరాయి డ్రామా ఎందుకని సోమిరెడ్డి వ్యాఖ్యానించారు. కాగా, జగన్‌రెడ్డిపై జరిగిన దాడిపై నిష్పక్షపాతంగా విచా రణ జరిపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ అధికార ప్రతినిధి సాబీర్‌ఖాన్ డిమాండ్ చేశారు. నెల్లూరులోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం వారు మీడియాతో మాట్లాడారు. 2019లో కోడికత్తి శీను మాదిరిగానే ఇప్పుడు కంకర రాయి కిషోర్ ఎవరైనా వచ్చాడేమో నిగ్గుతేల్చాలని కోరారు. ఎన్ని డ్రామాలాడినా సైకో ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాకి ప్రసాద్, నాయకులు అబ్దుల్ రసూల్, సుబ్రహ్మణ్యం, అరవ కిషోర్, ఆనంద్‌బాబు, సాజిత్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాచైతన్యంతోనే అగ్నిప్రమాదాల నివారణ

● డీఎఫ్‌వో శ్రీనివాసరెడ్డి ● అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



నివాళులర్పిస్తున్న అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది

నెల్లూరు(క్రైం), ఏప్రిల్ 14: అజాగ్రత్తతోనే అగ్నిప్రమాదాలు సంభవిస్తాయని, ప్రజాచైతన్యంతోనే అటువంటి ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని జిల్లా అగ్నిమాపశాఖ అధికారి(డీఎఫ్‌వో) వీ శ్రీనివాసరెడ్డి తెలిపారు. నెల్లూరులోని జిల్లా అగ్నిమాపక కార్యాలయం లో ఆదివారం అగ్నిమాపక వారోత్సవాలను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. అగ్ని ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విధి నిర్వహణలో మిగతా శాఖలకన్నా తాము నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భారీ నష్టం జరుగుతుందని, ఈ విషయాన్ని అగ్నిమాపక సిబ్బంది నిత్యం గమనంలో ఉంచుకుని విధులు నిర్వహించాలని సూచించారు. అగ్నిమాపక శాఖ సహాయాధికారి ఎస్ వేణుగోపాలరావు మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 20 వరకు అన్ని వర్గాల ప్రజలను చైతన్య పరిచేలా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అంతకు ముందు అమరవీరుల స్తూపం వద్ద విధి నిర్వహణలో మృతిచెందిన అగ్నిమాపక సిబ్బందికి నివాళులు అర్పించారు. అనంతరం వారోత్సవాల పోస్టర్లు, బ్రోచర్లను కలెక్టరేట్‌లో డీఆర్వో లవన్న, తెలుగుగంగ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ ఎం శ్రీనివాసులుతో కలిసి ఆవిష్కరించారు.

వైభవంగా విషుక్కణి

నెల్లూరు (సాంస్కృతికం), ఏప్రిల్ 14 : నగరంలోని స్వామి అయ్యప్ప సన్నిధిలో కేరళ సంప్రదాయ ఉగాది విషుక్కణి పండుగ ఆదివారం వైభవంగా జరిగింది. స్వామి వారికి, ఆలయానికి కూరగాయలు, పండ్లతో చేసిన అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. విశేష అభిషేకాలు, గణపతి హోమం నిర్వహించారు. అనంతరం స్వామి సన్నిధిలో పూజ చేసిన చిల్లర నాణేలను భక్తులకు పంచిపెట్టారు. అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమాలను ధర్మకర్తలు జీ శేషగిరిరావు, కత్తుల వెంకటరత్నం, గడ్డం రత్నయ్య, కత్తి మోహనరావు, మురళీధర్‌రెడ్డి, తదితరులు పర్యవేక్షించారు.

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కంభం, మాలేపాటి

నెల్లూరు (వైద్యం), ఏప్రిల్ 14 : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, కావలికి చెందిన మాలేపాటి సుబ్బానాయుడును రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదివారం నియమించారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు సూచనల మేరకు ఈ నియామకాలు చేపట్టారు. ఉదయగికికే చెందిన మన్నేటి వెంకటరెడ్డిని రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



రథంపై ఆదిదంపతులను చక్రస్నానానికి తీసుకెళుతున్న భక్తులు

సంగమేశ్వరుడికి
వైభవంగా చక్రస్నానం



కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

మనుబోలు, ఏప్రిల్ 14: బద్దెవోలు క్రాస్ రోడ్డు సమీపంలోనున్న సంగమేశ్వరాలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆది దంపతుల కల్యాణం ఆదివారం కనుల పండువగా నిర్వహించారు. మాచిరెడ్డి సురేంద్రరెడ్డి, మాధురి, ఆకుల ప్రసాద్‌రెడ్డి, చాముండేశ్వరి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. కల్యాణం తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చారు. భక్తులకు కల్యాణోత్సవ కమిటీ అన్న సంతర్పణ ఏర్పాటు చేసింది. కల్యాణం అనంతరం ఆదిదంపతులను రథంలో ఉంచి కండలేరు కాలుగ గట్టున చక్రస్నానం చేయించారు. అనంతరం ధ్వజా అవరోహణం చేసి వరపడిన మహిళలకు కొడిముద్ద ప్రసాదం అందజేశారు. కాగా, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆది దంపతులకు పట్టువస్త్రాలను సమర్పించారు.

ఇంటర్ ప్రవేశాలకు నోటిఫికేషన్

● మే 15 నుంచి దరఖాస్తుల విక్రయం

● అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు : ఆర్‌ఐవో

నెల్లూరు (విద్య), ఏప్రిల్ 14 : ఇంటర్మీడియట్ ప్రవేశాలకు సమయం ఆసన్నమైంది. 2024-25 విద్యా సంవత్సరానికి వివిధ కళాశాలల్లో రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ జనరల్, ఒకేషనల్ కోర్సులకు అడ్మిషన్ నోటిఫికేషన్‌ను ఇంటర్‌బోర్డు విడుదల చేసింది. కోర్సుల నమోదు ప్రక్రియ అన్ని కేటగిరీలు, కోటాలకు రెండు దశలుగా షెడ్యూల్ చేస్తున్నట్లు ప్రకటించింది. అన్ని కళాశాలల్లో కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్ కచ్చితంగా పాటించాలని, బోర్డు నిర్ణయించిన ఫీజులు కాకుండా అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తప్పవని ఇంటర్‌బోర్డు కమిషనర్ సౌరబ్ గౌర్ ఉత్తర్వులిచ్చినట్లు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి డాక్టర్ ఏ శ్రీనివాసులు తెలిపారు. మే 15 నుంచి దరఖాస్తుల విక్రయం ప్రారంభమవుతుండగా 22 నుంచి తొలి విడత అడ్మిషన్లు మొదలు పెడతారని, జూన్ 1వతేదీతో ఆ విడత పూర్తవుతుందని పేర్కొన్నారు. అలాగే జూన్ 10 నుంచి రెండో విడత అడ్మిషన్లు ప్రారంభించి జూలై 1వతేదీ నాటికి అడ్మిషన్ల ప్రక్రియ పూర్తిచేస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు వివరించారు. అన్ని కళాశాలలు కూడా షెడ్యూల్ ప్రకారం అడ్మిషన్ల వివరాలను సంబంధిత పోర్టల్ లాగిన్ ద్వారా ఇంటర్‌బోర్డుకు అందజేయాలని సూచించారు. ఫీజుల వివరాలను కళాశాల నోటీసు బోర్డుల్లో ప్రదర్శించాలని ఆదేశించారు. అధికంగా ఫీజులు వసూలు చేసినా, అడ్మిషన్లలో అక్రమాలు చోటు చేసుకున్నా కఠిన చర్యలతోపాటు కళాశాల గుర్తింపును రద్దు చేస్తామని హెచ్చరించారు.

నేడు నెల్లూరులో
బాస్కెట్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

నెల్లూరు (విద్య), ఏప్రిల్ 14 : జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నెల్లూరులోని వీఆర్ హైస్కూల్ క్రీడామైదానంలో జిల్లా బాల, బాలికల జూనియర్ జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి గాదం వాసు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2006 జనవరి 1 తర్వాత జన్మించిన వారు అర్హులని, ఎంపికైన క్రీడాకారులు నూజివీడులో ఈనెల 19 నుంచి 22వతేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు వయసు ధ్రువీకరణ పత్రాలతో సంబంధిత తేదీలో సాయంత్రం 5 గంటలలోపు క్రీడామైదానంలో సీనియర్ క్రీడాకారుడు వీ చైతన్య వసంతకుమార్ వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు ఫోన్ 9440879884 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

నేటి నుంచి పరిశోధన, విస్తరణ సలహా మండలి సమావేశాలు

నెల్లూరు(వ్యవసాయం), ఏప్రిల్ 14 : దక్షిణ మండల పరిశోధన, విస్తరణ సలహా మండలి సమావేశాలు సోమవారం నుంచి జరగనున్నాయి. నెల్లూరు వ్యవసాయ పరిశోధన స్థానంలో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు దక్షిణ మండల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం తిరుపతి ఏడీ డాక్టర్ సీ రమణ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నెల్లూరు, తిరుపతి, కడప, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలకు చెందిన శాస్త్రవేత్తలు పాల్గొంటారని తెలిపారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించి ప్రస్తుత పరిస్థితులు, గతేడాది క్షేత్రస్థాయిలో గమనించిన అంశాలపై సమీక్ష జరుగుతుందన్నారు.

పేదింట్లో విరిసిన విద్యాకుసుమం

● 983 మార్కులు సాధించిన లక్ష్మీప్రనూప



బుచ్చిరెడ్డిపాళెం, ఏప్రిల్ 14: బుచ్చిరెడ్డిపాళెంలో ఓ పేదింట్లో విద్యాకుసుమం విరిసింది. బుచ్చిలోని సెయింట్ మేరీస్ కళాశాల ఇంటర్ విద్యార్థిని అంబటి లక్ష్మీప్రనూప 1000కి 983 మార్కులు సాధించి విద్యకు పేదరికం అడ్డుకాదని నిరూపించింది. బుచ్చి హౌస్‌తోటలో అద్దె ఇంట్లో కాపురముంటున్న అంబటి హరికృష్ణ చిరుద్యోగి కాగా, భార్య ప్రత్యూష గృహిణి. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. హారిక పెద్ద కుమార్తె స్థానిక సెయింట్ మేరీస్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతోంది. అదే కళాశాలలో చెల్లెలు లక్ష్మీ ప్రనూప ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదివింది. శుక్రవారం విడుదలైన ఫలితాలలో 1000కి 983 మార్కులు సాధించి తన సత్తా చాటి తల్లిదండ్రులతోపాటు బంధువులు, స్నేహితులు, ఆత్మీయుల అభినందనలు పొందడంతోపాటు కళాశాల నిర్వాహకులు, అధ్యాపకుల మన్ననలు పొందింది.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

నెల్లూరు(క్రైం), ఏప్రిల్ 14: సీఐడీ రీజనల్ కార్యాలయం డీఎస్పీ కే వేణుగోపాల్, వారి సిబ్బంది ఆదివారం ఆదిత్య డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సబ్ ఇన్‌స్పెక్టర్ మహిత ఆధ్వర్యంలో ఎస్ఐలు షాజహాన్, బాలకోటయ్య, హెడ్ కానిస్టేబుల్ రాజగోపాలయ్య, కానిస్టేబుల్ రాజశేఖర్ బృందాలుగా ఏర్పడి సైబర్ నేరాలు జరుగుతున్న తీరు, వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ఎంజీ మాల్, ఆర్టీసీ బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్‌లో అవగాహన సదస్సులు నిర్వహిం చారు.

టీడీపీ పాలనలోనే వ్యాపారులకు న్యాయం : అజీజ్

నెల్లూరు (వెంకటేశ్వరపురం), ఏప్రిల్ 14 : రాష్ట్రంలో వ్యాపారుల పరిస్థితి దుర్భరంగా ఉందని, టీడీపీ పాలనలోనే వారికి న్యాయం జరుగుతుందని ఆ పార్టీ నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్ అన్నారు. నగరంలోని చిన్నబజార్‌లో ఆదివారం జరిగిన ఫ్రూట్ మర్చంట్స్ వేల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ, సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఎన్ని కల్లో అందరూ టీడీపీకి మద్దతివ్వాలని కోరారు. కార్యక్రమంలో జాఫర్ షరీఫ్, జిలానీబాషా, శరత్‌కుమార్‌రెడ్డి, బాషా తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా అంబేడ్కర్ జయంతి

కందుకూరు, ఏప్రిల్ 14 : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఆదివారం వాడవాడలా ఘనంగా జరిగాయి. కందుకూరు సబ్‌కలెక్టర్ జీ విద్యాధరి స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి, స్థానిక టీడీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి తన కార్యాలయంలో నివాళులర్పించడంతో పాటు పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం సెంటర్‌లో అంబేడ్కర్ యూత్‌ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్త దాతలను అభినందించారు. టీడీపీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్, పలువురు పార్టీ నాయకులతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఎంఆర్‌పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ నాయకుడు వర్లా దేవదాసు, జలదలంకి నరసింహారావు ఆధ్వర్యంలో, సీపీఎం నాయకులు ఎస్‌ఏ గౌసు, బీజేపీ నాయకులు ఘట్టమనేని హరిబాబు, బూషయ్య, రాఘవులు, వరప్రసాద్, ఏఏడీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గేరా చిరంజీవి, చనమాల కోటేశ్వరరావు, ముప్పవరపు కిషోర్, నరసయ్య, రావులకొల్లు బ్రహ్మానందం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. దోబుగుంటలోనూ అంబేడ్కర్ జయంతి నిర్వహించారు.

కావలిటౌన్ : పట్టణంలోని ముసునూరులోని కావ్య కృష్ణారెడ్డి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు. టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, బీజేపీ రాష్ట్ర నాయకుడు భరత్‌కుమార్, మాజీ ఎంపీపీ మాల్యాద్రి, దిలీప్‌కుమార్, వెంకట్రావు ఉన్నారు. స్థానిక ట్రంకురోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి, తుమ్మలపెంట రోడ్డులోని అంబేడ్కర్ పార్కులో జరిగిన కార్యక్రమంలో పీఎస్సార్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్, దావులూరి శ్యామ్‌సన్, జగదీష్ ఉన్నారు.

● సీపీఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ వెంకయ్య, మధుసూదన్‌రావు, కృష్ణయ్య, తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

అల్లూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బంది నాగరాజు, పెంచలబాబు తదితరులతో కలసి అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీడీవో జ్యోతి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే అల్లూరు పాతబస్టాండు కూడలిలోని బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లు సాల్మన్‌రాజు, నాయకులు సింహాద్రి, పప్పు సుధాకర్, బాలకృష్ణంరాజు, నరేంద్ర, మాల్యాద్రి పాలాభిషేకం చేశారు.

లింగసముద్రం: స్థానిక టీడీపీ కార్యాలయంలో తెలుగు యువత మండల అధ్యక్షుడు అడపా రంగయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్‌ల ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో మాల్యాద్రి, కండే మాలకొండయ్య, ఏ.నర్సయ్య, మాజీ ఎంపీపీ పీ.బాలకోటయ్య, మాజీ సర్పంచు నాగేశ్వరరావు పాల్గొన్నారు. లింగసముద్రం ఎస్సీ కాలనీలో యువకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, మానవహారం ఏర్పాటు చేశారు.

ఉలవపాడు : స్థానిక అంబేడ్కర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటంతో భారీ ఊరేగింపు నిర్వహించారు. కొల్లూరుపాడు, ఉలవపాడు, చాకిచర్లలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ జనసేన నాయకులు దేవళ్ల భాస్కరరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చాకిచర్లలో డాక్టర్ రాజేష్, సుస్మిత నివాళులర్పించారు.

కొండాపురం: ఉలవపాడు టీడీపీ కార్యాలయంలో నాయకులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పోలినేని రమేష్, దాసరి అశోక్, నర్రా శివన్నారాయణ, దేవినేని అశోక్ ఉన్నారు.

గుడ్లూరు : స్థానిక ఎన్టీఆర్‌ట్రస్ట్ భవన్‌లో టీడీపీ నాయకులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ బొమ్మ సెంటర్‌లో దళిత నాయకుడు గంగోలు మాల్యాద్రి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ప్రజాసంఘాల నాయకులు నివాళులర్పించారు. టీడీపీ మండల అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, సీపీఎం మం డల కన్వీనర్ వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు చెన్నారెడ్డి మహేష్, రావూరి వేణు, అజయ్‌బాబు, ప్రజాసంఘాల నాయకులు ఎం.జాలయ్య పాల్గొన్నారు.

బిట్రగుంట: బోగోలు కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి కొర్రా చంద్రశేకర్ ఆధ్వర్యంలో న్యాయవాది సునీల్, సుబ్బారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జై భీం రవిచంద్ర, సింహాద్రిరావు, ఎస్.మల్లి, బీజేపీ మండల అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసులు యాదవ్, ఎంఆర్‌పీఎస్ జిల్లా నేత జయరాజ్, పీఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు పసుపులేటి సుధాకర్, టీడీపీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు వేర్వేరుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిచారు.

● బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామిపాలెంలో అంబేడ్కర్ యువసేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో గండూరి శ్రీనివాలు, నీలం విజయ్‌కుమార్, బత్తుల రవిచంద్ర పాల్గొన్నారు.

ఆత్మకూరు: ఎంజీఆర్ బస్టాండ్ వద్ద జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకలో ఆత్మ కూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పాల్గొన్నారు. బ స్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహం జరిగిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు పాల్గొన్నారు. నియోజకవర్గ ఇన్ చార్జీలు మహేష్ మాదిగ, టి.లక్ష్మయ్య మాదిగ, ఆది నారాయణమాదిగ, రవి మాదిగ, చిన్నయ్య, బాలాజీ పాల్గొన్నారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వెంకటయ్య, పెంచలయ్య పాల్గొన్నారు.

సంగం: తహసీల్దారు కార్యాలయం వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత నాయకుడు కృష్ణ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు. శివాజీ సెంటర్‌లో ఏబీవీపీ విద్యార్థుల ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించారు. ఉడ్‌హౌస్ పేట, సిద్దీపురం, పడమటిపాళెంలో వేడుక చేశారు.

అనంతసాగరం: సోమశిలలో అంబేడ్కర్ విగ్రహం వద్ద చేపట్టిన వేడుకలో మునగపాటి సునీత, మాజీ ఎంపీపీ సుబ్బరాజు, పెంచలయ్య, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

సీతారామపురం: స్థానిక సచివాలయం, బస్టాండ్ సెంటర్‌లో సర్పంచ్ కొడవటికంటి భాగ్యకుమార్, ఎలిషా కుమార్, ఎంపీటీసీ అల్లూరురాజు, జిల్లా ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి జాషువా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఓబులేసు, కిరణ్, తిరుపతయ్య పాల్గొన్నారు.

ఉదయగిరి రూరల్: స్థానిక అంబేడ్కర్ భవన్ జరిగిన వేడుకలో మేకపాటి రాజగోపా లెరెడ్డితో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు. చెంచురామయ్య అతిథిగృ హంలో టీడీపీ మండల కన్వీనర్ బయ్యన్న ఆధ్వర్యంలో టీడీ పీ నాయకులు, యూటీఎఫ్ కార్యాలయంలో యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు నివాళులర్పించారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు నెహ్రూబాబు, మేకపాటి గౌ తంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో అసోసియేట్ డీన్ టీ.గోపికృష్ణ పాల్గొన్నారు. దళిత, గిరిజన అంబేడ్కర్ సేవాసమితి, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు కాకి శ్రీనివాసులు, జాషువా, ప్రసాద్‌లు అంబేడ్కర్ విగ్రహానికి నివా ళులర్పించారు. పుల్లాయపల్లి పీఎస్ కార్యాలయంలో సర్పంచ్ కల్లూరి శ్యామలాదేవి కృష్ణారెడ్డి కేక్ కట్ చేశారు.

కలువాయి: అంబేడ్కర్ ఇండియా మిషన్ కలువాయి మండల శాఖ, తెలుగుదేశం, బీజేపీ నాయకులు ఆదివారం అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు నాయుడు, కిషోర్‌రెడ్డి, మల్లికార్జున, దండు పెంచలయ్య, డాక్టర్ ఓబుల్‌రాజ్, గోపాల్ పాల్గొన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ కలువాయి సబ్ బ్రాంచ్ ఛైర్మన్ జీ.పెంచల పుల్లయ్య ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.



కందుకూరు: నివాళులర్పిస్తున్న సబ్‌కలెక్టర్ విద్యాధరి



లింగసముద్రం: నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు



ఉలవపాడు: సంబరాల్లో టీడీపీ, జనసేన నేతలు



గుడ్లూరు : నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు



బిట్రగుంట : రక్తదానం చేస్తున్న వీఎస్ఆర్‌పేట యువసేన సభ్యులు



కలువాయి: రక్తదానం చేస్తున్న యువత



ఆత్మకూరు: అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



అనంతసాగరం: నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు



సంగం: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



సీతారామపురం: అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

నేడు ఎన్నికల అధికారులకు శిక్షణ

ఉదయగిరి రూరల్, ఏప్రిల్ 14: స్థానిక మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో సోమవారం సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా పీవో, ఏపీవోలకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజారమేష్ ప్రేమ్‌కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శిక్షణకు అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, గైర్హాజరైతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

గ్రామాల్లో మేకపాటి ప్రచారం

దుత్తలూరు (ఉదయగిరి రూరల్), ఏప్రిల్ 14: రాచవారిపల్లి, జంగాలపల్లి, తురకపల్లి, భైరవరం గ్రామాల్లో ఆదివారం వైసీపీ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి విజయసంకల్పయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, జడ్పీటీసీ లెక్కల లక్ష్మీకాంతమ్మ, సర్పంచులు నంబూరి వసంత, వెంకటరమణమ్మ పాల్గొన్నారు.

కలువాయి: దాచూరు, కమ్మపాళెం, ముక్కుతిప్ప, పెరంకొండ, దాసరిపల్లె, వెరుబొట్లపల్లి గ్రామాల్లో ఆదివారం వైసీపీ వెంకటగిరి అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట వైసీపీ నాయకులు బి.అనిల్‌కుమార్‌రెడ్డి, మాకిరెడ్డి వెంకట కృష్ణారెడ్డి, పంగా పెంచలనరసారెడ్డి, పాల్గొన్నారు.

ఘనంగా 'వేదగర్భ' వార్షికోత్సవం

సీతారామపురం, ఏప్రిల్ 14: స్థానిక వేదగర్భ ఇంగ్లిష్ మీడియం స్కూల్ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పిడతల సుధాకర్, సిగె. కొండయ్య, బ్రహ్మయ్య, రంగనాయకులు, రమేష్ వచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులను అలరించాయి. కార్యక్రమంలో కరెస్పాండెంట్ బొల్లుపల్లి రామమోహన్, స్కూల్ హెడ్‌మిస్ రాగిషా, లీలక్రిష్ణ, ఉపాధ్యాయులు, తలిదండ్రులు పాల్గొన్నారు.



భరతనాట్యం చేస్తున్న విద్యార్థులు

బొల్లినేనిని కలిసిన కాకర్ల

ఉదయగిరి రూరల్, ఏప్రిల్ 14: మాజీ ఎమ్మెల్యే, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు బొల్లినేని వెంకటరామారావును శనివారం రాత్రి ఉదయగిరి నియోజవకర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ హైదరాబాదులోని తన అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తనతోపాటు నెల్లూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విజయానికి సహకరించాలని, నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని బొల్లినేనిని కోరినట్లు కాకర్ల తెలిపారు.



రేపటి నుంచి కాకర్ల ప్రచారం

వరికుంటపాడు: నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మండలంలో మంగళవారం నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ చంద్ర మధుసూదనరావు తెలిపారు. తొలిరోజు గణేశ్వరాపురం నుంచి ప్రచా రాన్ని ప్రారంభించి తూర్పురొంపిదొడ్ల, దక్కనూరు, తూర్పుకొండారెడ్డిపల్లి, తిమ్మారెడ్డిపల్లి, వేంపాడు పంచాయతీల్లో కొనసాగుతుం దన్నారు. 19వ తేదీ వరకు మిగిలిన పంచాయతీల్లోనూ యధావిధిగా ప్రచారం చేపడతామన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకు లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అధికారంలోకి రాగానే ప్రతి ఇంటికి తాగునీరు, రోడ్లు

● కురుగొండ్ల లక్ష్మీసాయిప్రియ

కలువాయి: టీడీపీ అధికారంలోకి రాగానే ప్రతి ఇంటికి తాగునీరు, రోడ్డు వేయిస్తానని వెంకటగిరి తెలుగుదేశం అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మీ సాయిప్రియ హామీ ఇచ్చారు. వెంకటరెడ్డిపల్లిలో ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను తెలియజేశారు. రూ.4వేలు పింఛన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం గురించి తెలిపారు. చదువుకొంటున్న మన బిడ్డలు భవిష్యత్తు బాగుపడాలంటే చంద్రబాబు నాయుడును సీఎం చేసుకోవాలని కోరారు. ఏ ఇంటికి వెళ్లినా మా కాలనీకి రోడ్డు లేదు. కనీసం మాకు తాగునీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఐదేళ్ల వైసీపీ పాలన ఇలా ఉందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిపై రాళ్ల దాడి చేశారని వైసీపీ నాయకులు నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు. టీడీపీకి ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని తప్పకుండా అధికారంలోని వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆమె వెంట టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు జీ.వెంకటేశ్వర్లునాయుడు, సుదర్శన్, రాజేష్‌రెడ్డి, ఎస్ఎస్ఆర్ నాయుడు, జనసేన నాయకులు వెంకటపతి, మనోహర్ పాల్గొన్నారు.



ఇంటింటా ప్రచారం చేస్తున్న కురుగొండ్ల లక్ష్మీ సాయిప్రియ

ఉత్తుత్తి సవాళ్లు మానండి : టీడీపీ

బిట్రగుంట, ఏప్రిల్ 14: సార్వత్రిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు వైసీపీ నాయకులు చేస్తున్న ఉత్తుతి సవాళ్లు మాని నిజాయితీగా వ్యవహరించాలని టీడీపీ నాయకులు హితవు పలికారు. బోగోలు మండల టీడీపీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరావు మాట్లాడుతూ బోగోలు మండల వైసీపీ నేత చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. వైసీపీ నుంచి ఏ ఒక్కరూ టీడీపీలో చేరలేదని తొడకొట్టడం కాదని, విశ్వనాథరావుపేటలో ఇద్దరు వార్డు మెంబర్లు, ఏనుగులబావి పంచాయతీ వైస్ సర్పంచు, అల్లిమడుగు పంచాయతీ వార్డు మెంబర్లు దాసరి శ్రీనివాసులు, రమేష్, జేపీగూడూరు మాజీ సర్పంచు మాలకొండయ్య, వార్డు మెంబరు ఆనందరావు వైసీపీ నుంచి గెలుపొందిన వారు కాదా అని ప్రశ్నించారు. గతంలో నువ్వు చేసిన అవినీతి ఆరోపణపై ప్రసన్నుడి సన్నిధిలో ప్రమాణానికి రాకుండా పోలీసులతో చెప్పి ఆపింది ఎవరని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నేతలు ఎల్.సుధీర్‌బాబు, కే.వేంకటేశ్వర్లురెడ్డి, కే.రఘురామ్‌నాయుడు, వై.వెంకటేశ్వర్లు రెడ్డి, వెంకటేశ్వర్లు యాదవ్, ఆర్.విజయకుమార్‌యాదవ్, పాల్గొన్నారు.

అశ్వవాహనంపై సంగమేశ్వరుడు

సంగం, ఏప్రిల్ 14: సంగమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం అర్ధరాత్రి స్వామివారు అశ్వవాహనంపై ఊరేగారు. అంతకుముందు కామాక్షీదేవి సంగమేశ్వరస్వామి ఉత్సవవిగ్రహాలను అశ్వవాహనంపై ఉంచి గజ పూలమాలలతో అలంకరించారు. స్వామి ఉత్సవానికి భక్తులు కర్పూర హారతులతో స్వాగతం పలికి మొక్కులు తీర్చుకున్నారు.



అశ్వవాహనంపై ఊరేగుతున్న సంగమేశ్వరుడు

వైభవంగా హంస వాహనసేవ

శ్రీరామ నవమిని పురస్కరించుకుని సిద్దీపురంలో వెలసిన సీతారామస్వామి శనివారం అర్ధరాత్రి హంస వాహనపై ఊరేగారు. ఈ సందర్భంగా సీతాదేవి, శ్రీరామచంద్రమూర్తి ఉత్సవ విగ్రహాలను గజ పూలమాలలతో అలంకరించారు. భక్తులు కర్పూర హారతులతో స్వాగతం పలికి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమానికి గౌడ్ సంఘంవారు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

గెలిస్తే న్యాయం.. ఓడితే సాయం..!

● ఇదే నా నినాదం : పసుపులేటి సుధాకర్

బిట్రగుంట, ఏప్రిల్ 14: ఎన్నికల్లో గెలిస్తే ప్రజలకు న్యాయం చేస్తా.. ఓడితే సాయం చేస్తా.. అనే నినాదంతో ప్రజాతీర్పు కోసం స్వతంత్ర అభ్యర్థిగా కావలి నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నానని పీఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపకుడు పసుపులేటి సుధాకర్ అన్నారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ ఇబ్రహీంపేటలో ఆదివారం ఆయన తన ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. విశ్వనాథరావుపేట నుంచి ఏడుగురు, తాటిచెట్లపాలెం నుంచి 30 మంది ఆయనకు అండగా ఉంటామని కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా నిస్వార్థంతో నియోజకవర్గంలోని ప్రజలకు సేవలు చేస్తున్నానని తెలిపారు. పార్టీల అండలేక పోయినా ప్రజాబలం ఉందన్న నమ్మకంతోనే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వెంకటేశ్వర్లు, సుబ్బారావు, బ్రహ్మయ్య, షఫీ, అన్వర్, జగదీష్, ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.



తనకు మద్దతు తెలిపిన వారితో పసుపులేటి సుధాకర్

ఓటమి భయంతో జగన్నాటకాలు : కావ్య

కావలి, ఏప్రిల్ 14: రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఓటమి భయంతో జగన్నాటకాలు ప్రారంభించారని, ఈ నాటకాలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 39వ వార్డు పెంకుల ఫ్యాక్టరీ ప్రాంతంలో ఆదివారం టీడీపీ, జనసేన, బీజేపీ స్థానిక నేతలతో కలిసి ఆయన ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ అధికారంలోకి వస్తే అందించే పథకాల గురించి వివరిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల సమయంలో అధికారం కోసం సొంత బాబాయిని హత్య చేయించి సానుభూతి డ్రామాలాడారన్నారు. అలాగే కోడికత్తి డ్రామా ఆడి ఓ దళితుడి జీవితాన్ని ఐదేళ్ల జైలులో మగ్గబెట్టాడని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు రాళ్లతో దాడి డ్రామాకు జగన్ తెరతీశారన్నారు. ఇదంతా ఎన్నికల స్టంట్‌లో భాగమేనని ప్రజలకు అర్థమైందన్నారు. ఈ రాక్షస పాలనను అంతమొందించేందుకు నారా చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన ఆవశ్యకత మనపై ఉందన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటానికి కావలిలో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న టీడీపీ అభ్యర్థి కావ్య

ఇంటింటి ప్రచారంలో ఇంటూరి సౌజన్య

కందుకూరు, ఏప్రిల్ 14 : కందుకూరులోని 18వ వార్డు, సీపీఐ, కోటారెడ్డి హాస్పిటల్ ఎదురు ప్రాంతంలో ఆదివారం టీడీపీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య స్థానిక జనసేన, బీజేపీ నాయకులతో కలసి ప్రచారంలో పాల్గొన్నారు. రాష్ట్రం అన్నిరంగాలలో అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యేగా ఇంటూరి నాగేశ్వరరావుని, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలిపించుకొని నియోజకవర్గంతోపాటు నెల్లూరు పార్లమెంట్ అభివృద్ధికి మద్దతుగా నిలబడాలని ఇంటింటి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఇన్‌చార్జ్ ఘట్టమనేని హరిబాబు, నాయకులు మల్లేపల్లి ప్రసాదరావు, ముచ్చు శ్రీను, నగర జైకృష్ణ, ఈదర రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ శ్రేణులతో కలిసి ప్రచారం చేస్తున్న సౌజన్య

గొట్టిగుండాలలో టీడీపీ ఇంటింటి ప్రచారం

కొండాపురం, ఏప్రిల్ 14: మండలంలోని గొట్టిగుండాలలో ఆదివారం తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు కుంకు జయమ్మ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ఇంటింటికి వెళ్లి అందచేశారు. త్వరలో జరగనున్న ఎన్నికలలో ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్, నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పరిశీలకుడు కామేపల్లి సుబ్బారావు, నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి యారవ క్రిష్ణయ్య, యూనిట్ ఇన్‌చార్జి రామమోహన్, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు అందజేస్తున్న టీడీపీ నాయకులు

రోడ్డు తవ్వారు.. వదిలేశారు..!

● వాహనదారులు, ప్రజలకు తప్పని తిప్పలు

లింగసముద్రం, ఏప్రిల్ 14 : మండలంలోని సత్యనారాయణపురం - అన్నెబోయినపల్లి గ్రామాల మధ్య ఉన్న పంచాయతీరాజ్ రోడ్డును అభివృద్ధి పేరుతో నాలుగు నెలల క్రితం తవ్వి నిర్మాణ పనులు చేపట్టకుండా వదిలేశారు. దీంతో ఈ మార్గంలో వెళ్లే వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్లతరబడి గుంతలమయమై ప్రయాణానికి అనువుగా లేని ఈ రోడ్డుతో వాహనదారులు అవస్థలు పడుతున్న క్రమంలో జిల్లా కలెక్టర్ స్పందించి రోడ్డు నిర్మాణానికి ఉపాధి హామీ పథకం నుంచి రూ.40 లక్షలు మంజూరు చేశారు.దీంతో పంచాయతీరాజ్ అధికారులు కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించగా ఆయన పాత రోడ్డును తవ్వేశారు. అయితే నిధులు విడుదలలో కొంత సాంకేతిక సమస్య ఏర్పడింది. అయితే రెండు నెలల క్రితం ఆ సమస్య తొలగినప్పటికీ ఎన్నికల షెడ్యూల్ రావడంతో పనులు చేస్తే బిల్లులు మంజూరు కావనే భయంతో కాంట్రాక్టర్ పనులు ప్రారంభించకుండా వదిలేసినట్లు తెలుస్తోంది. ఇదిలావుండగా మండలంలోని వెంగళాపురం నుంచి ఊట్లపాలెం వరకు ఉన్న తారు రోడ్డు, శింగరపాలెం నుంచి గంగపాలెం వరకు, విశ్వనాథపురం నుంచి వీఆర్ కోట వరకు, అన్నెబోయినపల్లి నుంచి అంగిరేకులపాడు వరకు ఉన్న లింకు రోడ్లు గుంతలమయమై అధ్వానంగా ఉన్నాయి. దీంతో ఈ రోడ్లపై ప్రయాణం వాహనదారులకు నరకప్రాయంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి రోడ్ల మరమ్మతులకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.



సత్యనారాయణపురం-అన్నెబోయినపల్లి గ్రామాల మధ్య తవ్వి వదిలేసిన రోడ్డు

టీడీపీలో చేరిన మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకట రమణమ్మ

ఆత్మకూరు, ఏప్రిల్ 14: వైసీపీకి చెందిన ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ ఆదివారం టీడీపీలో చేరారు. నాగులపాడులో టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో ఆమెకు టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఇప్పటికే వైసీపీకి చెందిన ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సర్దార్, కౌన్సిలర్ కొప్పోలు రమాదేవి టీడీపీ తీర్థం పుచ్చుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చేరికతో పార్టీకి మరింత బలం చేకూరినట్లయింది.



వెంకటరమణమ్మకు కండువా వేస్తున్న ఆత్మకూరు టీడీపీ అభ్యర్థి ఆనం

టీడీపీలోకి అల్లిమడుగు వాసులు



పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న వేణుగోపాల్‌రెడ్డి

బిట్రగుంట, ఏప్రిల్ 14: బోగోలు మండలం అల్లిమడుగు గ్రామంలోని అన్ని కుటుంబాలు టీడీపీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు, కుంచాల తిరుమలేష్‌ల ఆధ్వర్యంలో ఆదివారం టీడీపీలో చేరారు. కావలి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి దగుమాటి(కావ్య) క్రిష్ణారెడ్డి సోదరుడు వేణుగోపాల్‌రెడ్డి వారికి పార్టీ కండువ కప్పారు. అనంతరం టీడీపీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు, జిల్లా నేత కాండ్ర రఘురామనాయుడు ఆధ్వర్యంలో నాగులవరంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

22న అరుణాచలం యాత్రకు ప్రత్యేక బస్సు

కందుకూరు, ఏప్రిల్ 14: భక్తుల సౌకర్యార్థం కందుకూరు డిపో నుంచి అరుణాచలంకు ఈనెల 22న కందుకూరు ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజరు పెద్దన్నశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పౌర్ణమి సందర్భంగా అరుణాచలం గిరిప్రదక్షిణతో పాటు శివకంచి, విష్ణుకంచి, కంచికామాక్షి, సమయపురం, జంబుకేశ్వరం, శ్రీరంగం, మధురై, రామేశ్వరం, తంజావూరు, చిదంబరం తదితర క్షేత్రాలను దర్శించడం జరుగుతుందని ఆయన తెలిపారు. నాలుగు రోజుల ఈ యాత్రలో ప్రయాణీకులకు భోజన సౌకర్యంతో కలిపి టిక్కెట్ రూ.5,200గా నిర్ణయించినట్లు తెలిపారు. వివరాలకు 7382889870ను సంప్రదించాలని కోరారు.

భగవద్గీతపై ప్రచారం

ఉదయగిరి రూరల్, ఏప్రిల్ 14: తెలుగు సంవత్సరం ప్రారంభం సందర్భంగా త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక దుత్తలూరు వారి ఆధ్వర్యంలో ఆదివారం గంగిరెడ్డిపల్లి, గానుగపెంటపల్లి, మాసాయిపేట, సున్నంవారిచింతల, వీరారెడ్డిపల్లి,, గుడినరవ గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేసి భగవద్గీతపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంధాలతో ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు ప్రసాద్, కమిటీ సభ్యులు నరసింహులు, నాగమ్మ, మహేంద్ర, మధు, రమణమ్మ, రమణయ్య, ప్రేమ్‌కుమార్, కల్యాణి, కాశమ్మ, గుణశేఖర్ పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న కమిటీ సభ్యులు

వాడవాడలా అంబేడ్కర్ జయంతి వేడుకలు



విడవలూరు: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ప్రశాంతిరెడ్డి

విడవలూరు, ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు మండలంలో ఆదివారం ఘనంగా జరిగాయి. విడవలూరులోని రాంనగర్‌లో దళిత మహిళా నాయకురాలు పల్లం శేషమ్మ, ప్రసన్న, జగదీష్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. రామతీర్థంలో గ్రామ సర్పంచు చిమటా వెంకటేశ్వర్లు, నాటూరు వెంకటేశ్వర్లు, నాటూరు శీనయ్య ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ముదివర్తి గ్రామంలో కో ఆప్షన్ మెంబరు ఎస్.కె రఫీ, మైనార్టీ సెల్ నాయకుడు ఇమాంబాషా ఆధ్వర్యంలో దళిత కాలనీలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్లపల్లి, వరిణి, దండిగుంట గ్రామ సర్పంచులు రామిశెట్టి వెంకటేశ్వర్లు, రావిల్ల మల్లికార్జున, బెల్లంకొండ సుప్రజలు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రజలకు స్వీట్లు పంచారు.

బుచ్చిరెడ్డిపాళెం: అంబేడ్కర్ ఆశయాల స్ఫూర్తితో ముందుకు సాగాలని ఎన్డీఏ కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కుమారుడు అర్జున్‌రెడ్డి అన్నారు. ఆదివారం బుచ్చి నగర పంచాయతీ 2వవార్డులో వార్డు ఇన్‌ఛార్జ్ జూగుంట పురుషోత్తం, కౌన్సిలర్ కల్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ఉసురుపాటి ప్రసాద్, మౌళి, పుట్టా సుబ్రమణ్యంనాయుడు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలను కాలరాస్తున్నారు...

రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన వారే కాలరాస్తున్నారని బుచ్చి నగర పంచాయతీ 3వ వార్డు కౌన్సిలర్ ప్రత్యూష అన్నారు. ఆదివారం జొన్నవాడ సెంటర్‌లోవున్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. ఈ కార్యక్రమంలో సూరా శ్రీనివాసులరెడ్డి, కిషోర్, పాల్గొన్నారు.

ఇందుకూరుపేట : మండలంలోని పల్లెపాడు పినాకినీ సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో కోకన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి, సర్వమత ప్రార్థనలు జరిగాయి. కమిటీ సభ్యురాలు గంపల మంజుల అంబేడ్కర్ చిత్రపటానికి మాలవేసి నివాళులర్పించారు. అనంతరం మహాత్మాగాంధీ విగ్రహం, పొనక కనకమ్మ విగ్రహాలకు ఖాదీ వస్త్రాలు, నూలుమాలలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్, బాలవేమయ్య, దార్ల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

వెంకటాచలం: మండల ఎస్సీ సెల్ కమిటీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. రాష్ట్రంలో వైసీపీ నియంత పాలన నుంచి ప్రజాస్వామ్యాన్ని రక్షిం చాలంటే ఎన్నికల్లో టీడీపీని ఆదరించాలని టీడీపీ ఎస్సీ సెల్ నేతలు పిలుపునిచ్చారు.

అలాగే కనుపూరులో జనసేన నేత కాకి శివకుమార్, మంద చిరంజీవి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.

మనుబోలు: స్థానిక అంబేడ్కర్ నగర్ వద్ద అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వైసీపీ, టీడీపీ నాయకులు విడివిడిగా అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ రైతు రాష్ట్ర కార్యదర్శి రాయపాటి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి దళితులు బుద్ధి చెప్పాలన్నారు.

తోటపల్లిగూడూరు: మండలంలోని కొత్తపాలెం, మహాలక్ష్మీపురం, కోడూ రు, చిన్నచెరుకూరు, ఇసుకపాలెం గ్రామాలలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు రాజబాబు, మాజీ సర్పంచ్ ఊటుకూరు శ్రీనివాసులు, మైనారిటీ నాయకులు షేక్ అబుబకర్, తదితరులు పాల్గొన్నారు.

కోవూరు : అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక దళిత కాలనీలోని విగ్రహానికి ఆదివారం బహుజన సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడింపాటి అనీల్, జిల్లా కార్యదర్శి కడింపాటి అశోక్, బహుజన నాయకులు బి మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు. అలాగే బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఆ పార్టీ నాయకులు గాదిరాజు చక్రవర్తి, పోలిశెట్టి సుబ్బారావు, బాలకృష్ణ, గాదిరాజు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు. టీడీపీ జాతీయ కమిటీ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అంబేడ్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు.

రాక్షస పాలనను అంతం చేయాలి : కురుగొండ్ల

సైదాపురం: వైసీపీ రాక్షస పాలన అంతంచేయాలని టీడీపీ మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జ్ మంగళపూరి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబే డ్కర్ జయంతి వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మీసాయిప్రియ, తిరుపతి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్‌రావును గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నరసంహ, టీడీపీ మండల అధ్యక్షుడు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి, టీడీపీ మండల ఇన్‌చార్జ్ తానంకీ నానాజీ, పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి

బుచ్చిరెడ్డిపాళెం, ఏప్రిల్ 14: టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కుమారుడు అర్జున్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన బుచ్చి నగర పంచాయతీలోని 11, 12 వార్డుల్లో ఆ వార్డు ఇన్‌చార్జ్‌లు ముయూరి ప్రభాకర్, ఎంవీ శేషయ్యలతో కలిసి వేమిరెడ్డి దంపతులను గెలిపించాలని కోరుతూ టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో ఎన్నికల ప్రచారం చేశారు.

గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తాం..

కొడవలూరు: వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని గెలిపిస్తే అభివృద్ధిచేసి చూపిస్తామని వేమిరెడ్డి కోడలు ఇషితారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలో రెడ్డిపాలెం, ఆలూరుపాడుల్లో టీడీపీ సీనియర్ నాయకుడు బద్వేల్ వినీల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొని వేమిరెడ్డి దంపతులను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పల్లంరెడ్డి సురేష్‌రెడ్డి, గునపాటి మధుసుదన్‌రెడ్డి, డేగా రవిరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ ఇంటింటి ప్రచారం

బుచ్చిరెడ్డిపాళెం: నాగమాంబాపురంలో గ్రామ నాయకులు వంటేరు గిరి, కత్తి మహేష్ ఆధ్వ ర్యంలో వేమిరెడ్డి దంపతుల తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

వేమిరెడ్డి దంపతులకు చేనేతల మద్దతు

వేమిరెడ్డి దంపతులకు చేనేతలు మద్దతు తెలిపారు. ఆదివారం లేగుంటపాడులో నిర్వహించిన ఆత్మీయ సభకు మండలం నుంచి 300 చేనేత కుటుంబాలతో పోలిశెట్టి నరసయ్య తరలివెళ్లారు.

అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభం

పొదలకూరు, ఏప్రిల్ 14 : పట్టణంలోని ఫైర్‌స్టేషన్‌లో ఆదివారం అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసీల్దారు వీరవసంతకుమార్ ఫైర్ పోస్టర్లు, కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ టి విజయవీరకుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

కోవూరు, ఏప్రిల్ 14: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రంగనాథ్‌గౌడ్ అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ప్రిన్సిపాల్ సికిందర్, అధ్యాపక సిబ్బందిని అభినందించారు.

ఎన్నికల నాటికి వైసీపీ పూర్తిగా ఖాళీ : సోమిరెడ్డి

● 120 కుటుంబాలు టీడీపీలో చేరిక



వెంకటాచలం : టీడీపీలో చేరిన వారితో మాజీ మంత్రి సోమిరెడ్డి

వెంకటాచలం, ఏప్రిల్ 14: రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదించేందుకు రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ ఏకమవుతున్నారని, వైసీపీ ఊళ్లకు ఊళ్లుగా ఖాళీ అవుతోందని, ఎన్నికల నాటికి పూర్తిగా ఖాళీ అవ్వడం ఖాయమని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం నెల్లూరులోని వేదాయపాళెంలో ఉన్న సోమిరెడ్డి కార్యాలయంలో వెంకటాచలం మండలంలోని గొలగమూడికి చెందిన 30 కుటుంబాలు, కంటేపల్లికి చెందిన 80 కుటుంబాలు, రామదాసుకండ్రిగకి చెందిన 10 కుటుంబాలు మొత్తం 120 కుటుంబాలు సోమిరెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిల సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వీరందరికీ పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో రాజాయాదవ్, పార్థసారధినాయుడు, సత్తార్‌సాహెబ్, గోపాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామమందిరంలో సోమిరెడ్డి ప్రత్యేక పూజలు

మండలంలోని ఈదగాలి గ్రామంలో ఆదివారం సాయంత్రం సోమిరెడ్డి తన అక్క సంయుక్తమ్మ, బావ రాధాకృష్ణారెడ్డి, కుమార్తై డాక్టర్ సింధురెడ్డి, బిందురెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. శ్రీరామ మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రాగానే వైసీపీ నాయకులు దండుకున్న గ్రావెల్ సొమ్మును తిరిగి పేదలకు పంచిపెడతామన్నారు. సోమిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో కూటమి తిరుపతి ఎంపీ అభ్యర్థి వెలగపూడి వరప్రసాద్‌రావు, రాజాయాదవ్, నాగేంద్రప్రసాద్, చల్లా నాగార్జున్‌రెడ్డి, హరిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

కూటమి తరఫున పోటీ చేస్తున్న తిరుపతి ఎంపీ, సర్వేపల్లి ఎమ్మెల్యే అభ్యర్థులిద్దరిని గెలిపించాలని కూటమి తిరుపతి ఎంపీ అభ్యర్థి వెలగపూడి వరప్రసాద్‌రావు కోరారు. సర్వేపల్లిలో ఆదివారం సాయంత్రం జనసేన, బీజేపీ నాయకులు ఏర్పాటుచేసిన ఎన్నికల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్‌నాయుడు, బీజేపీ సమన్వయకర్త రవీంద్రరెడ్డి, తదితరులున్నారు.

సోమిరెడ్డి కుమార్తై, కోడలు ప్రచారం

మండలంలోని రామదాసు కండ్రిగలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కుమార్తై డాక్టర్ సింధురెడ్డి, చవటపాళెం పంచాయతీ ఎర్రగుంట గ్రామంలో కోడలు శృతిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు, సోమిరెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి సోమిరెడ్డిని ఆశీర్వదించాలని కోరారు.

జిల్లాలో అన్నిస్థానాలు కూటమివే..!



అసమ్మతి నేతలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యేలు ఆనం, కురుగొండ్ల, అభ్యర్థి లక్ష్మీసాయిప్రియ, గంగాప్రసాద్

రాపూరు (డక్కిలి), ఏప్రిల్ 14: ఉమ్మడి నెల్లూరు జిల్లాలో అన్నిస్థానాల్లో కూటమి అభ్యర్థులే విజయం సాధిస్తారని మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం రాపూరు మండలం సంక్రాంతిపల్లిలోని చెన్ను ప్రథమ వర్థంతి సభకు హాజరై నివాళులర్పించారు. అనంతరం వెంకటగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల వైసీపీ అసమ్మతి నేతలతో మండలాల వారీగా పిలిపించి మాట్లాడారు. ఆ సమయంలో మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, టీడీపీ అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మీసాయిప్రి, ప్రముఖ పారిశ్రామికవేత్త గంగాప్రసాద్‌లను అసమ్మతి నేతలకు పరిచయం చేశారు. అందుకు అక్కడ వున్నవారంతా ఆనం మాటకు కట్టుబడి వున్నట్లు ప్రకటించడంతో ఈ నెల 16న టీడీపీలో చేరేందుకు ముహూర్తం ఖరారు చేశారు. అనంతరం ఆనం మీడియాతో మాట్లాడారు. విలువలు లేని దగ్గర తాను ఉండలేకే ఎన్నికలకు ఏడాది ముందే పార్టీ నుంచి పక్కకు తప్పుకొన్నట్లు గుర్తుచేశారు. అంతేకాక తాను, చెన్ను బాలకృష్ణారెడ్డి, మెట్టుకూరు ధనుంజయరెడ్డి ఆ పార్టీలో ఎన్నో అవమానాలు ఎదుర్కొవాల్సి వచ్చిందన్నారు. లక్ష్మీసాయిప్రియకి జనంలో వున్న ఆదరణ చూస్తుంటే ఆమె గెలిచిపోయినట్లే అని అనిపిస్తుందన్నారు. కార్యక్రమంలో చెన్ను తిరుపాల్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మేడికొండ పద్మమోహన్ నాయుడు, చెన్ను అశోక్ రెడ్డి, చిగురుపాటి ప్రసన్న, నల్లవడ్ల వెంకటరమణారెడ్డి, మూరంరెడ్డి మధుసూదనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవసమాజ నిర్మాణమే లక్ష్యం : ప్రశాంతిరెడ్డి



విడవలూరు: గాదెలదిన్నెలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

విడవలూరు, ఏప్రిల్ 14: భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా కోవూరు నియోజకవర్గంలో నవ సమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తానని కోవూరు శాసనసభ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని గాదెల దిన్నెలో స్థానిక టీడీపీ నాయకుడు వెల్లంపల్లి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, జనసేన, బిజేపీ నాయకులతో కలసి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. తొలు త వావిళ్ల గ్రామంలోని మిక్సిడ్ కాలనీలో ఆమె పర్యటించారు. అనంతరం గాదెలదిన్నెలోని కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని గ్రామంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలకు వైసీపీ తూట్లు పొడిచిందన్నారు. నారా చంద్రబాబునాయుడిని ఎన్నికల్లో గెలిపిం చాలన్నారు. ఎన్నికల్లో ఓటమి భయంతో వైసీపీ నాయకులు తనపై లేనిపోని అపవాదులను ప్రచారం చేస్తున్నారని, ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారన్నారు. ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఎన్నికల్లో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, బెజవాడ గోవర్ధన్‌రెడ్డి, తంగేళ్ల శంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆక్వా రంగాన్ని ఆదుకుంటాం

ఇందుకూరుపేట: ఆక్వారంగాన్ని ఆదుకుంటామని వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. మండలంలోని గంగపట్నం గ్రామంలో ఆదివారం ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీచేసి తెలుగుదేశం ప్రభుత్వం రాగానే అమలు చేసే పథ కాలను ప్రజలకు వివరించారు. ఆక్వా రైతులకు తక్కువ ధరతో నాణ్యమైన విద్యుత్ అందిస్తామని తెలిపారు. గ్రామాలలో సమస్యలను పరిష్క రిస్తామని, వరదలకు కూలిపోయిన గంగపట్నం పల్లెపాలెం బ్రిడ్జిని నిర్మిస్తా మని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో వేమిరెడ్డి దంపతులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, రావెళ్ల వీరేంద్రచౌదరి, కొండూరు సుధాకర్‌రెడ్డి, గుడి హరికుమార్‌రెడ్డి, బీజేపీ నాయకులు కైలాసం శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

నెల్లూరు సిటీ, రూరల్
కోవూరు, సర్వేపల్లి



టీడీపీ కార్యాలయంలో అంబేడ్కర్‌కు అంజలి ఘటిస్తున్న అజీజ్ తదితరులు

జోహార్ అంబేడ్కర్!

● బాబాసాహెబ్‌కు ఘన నివాళి

నెల్లూరు (విద్య), ఏప్రిల్ 14 : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆదివారం నెల్లూరులో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాల యాలు, సంఘాలు, సంస్థలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

● జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యాశాఖ జేడీ మువ్వా రామలింగం, డీఈవో రామారావు కలిసి అంబేడ్కర్‌కు నివాళులర్పించారు.

● బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎస్ఎస్ఏ ఏఎంవో సుధీర్ బాబు, ప్రభుత్వ ఆసుపత్రి అసోసియేట్ ప్రొఫెసర్ కిరణ్‌కుమార్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ అధికారి బాలసుబ్రహ్మణ్యం, బీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాసా ప్రసాద్ పాల్గొన్నారు



అంబేడ్కర్‌కు సెల్యూట్ చేస్తున్న ఏఎస్పీ సౌజన్య

● ఎస్టీయూ జిల్లా కార్యాలయంలో అంబేడ్కర్ చిత్ర పటానికి సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు వై అశోక్‌బాబు, జీ రాజమనోహర్ నివాళులర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, ఎస్టీయూ ఆర్థిక కార్యదర్శి నరసింహం పాల్గొన్నారు.

● కేఏసీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఆర్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధ్యాపకులు పులి చెంచయ్య, రమణారెడ్డి, గోపాల్ రెడ్డి, సంజీవ్‌బాబు, శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లూరు (వైద్యం): ఇండియన్ రెడ్‌క్రాస్ దివ్యాంగుల కేంద్రంలో అంబేడ్కర్ జయంతి వేడు కలు జరిగాయి. రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యుడు దాసరి రాజేంద్రప్రసాద్, కార్యాలయం కార్యదర్శి మస్తానయ్య, కో కన్వీనర్ బలరామయ్యనాయుడు, దివ్యాంగుల కేంద్రం ప్రిన్సిపాల్ గురునాథరావు, వైస్ ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

పోలీసు శాఖలో...

నెల్లూరు(క్రైం): జిల్లా పోలీసు కార్యాల యంలో బాబాసాహెబ్ చిత్రపటానికి ఏఎస్పీ సీహెచ్ సౌజన్యతోపాటు పలువురు పోలీసు అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశంలో విప్లవాత్మక మార్పులకు అంబేడ్కర్ శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్ఐ అంకమరావు, ఎలక్షన్ సెల్ ఎస్ఐ సుబ్బారావు పాల్గొన్నారు.

● అగ్నిమాపకశాఖ కార్యాలయంలో డీఎఫ్‌వో శ్రీనివాసరెడ్డి, సహాయ అధికారి వేణుగోపాల్, సిబ్బంది నివాళులర్పించారు.

● జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వీఆర్‌సీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

నెల్లూరు(హరనాథపురం): అంబేడ్కర్ ఆశయసాధను కృషి చేయాలని బీసీ వెల్ఫేర్ ఈడీ వెంకటయ్య అన్నారు. అంబేడ్కర్ మిషన్ కార్యాలయం, బీసీ సంక్షేమ వసతి గృహంలో ఆ మిషన్ నెల్లూరు శాఖ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు జరిగాయి. మిషన్ వర్కింగ్ చైర్మన్ తిరువల్లూరు, వైకుంఠం రామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో శ్రద్ధాంజలి...

నెల్లూరు రూరల్ : నెల్లూరు రూరల్‌లోని పలు ప్రాంతాల్లో అంబేడ్కర్‌కు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. దేవరపాళెంలో మాదిగ మహావీరుల సంఘం రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి బాబు ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. కుల వివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలోనూ జయంతి వేడుకలు నిర్వహించారు. రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో టీడీపీ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఎన్ఎంసీ కార్యాలయంలో మేయర్ స్రవంతి అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. పెద్దచెరుకూరు, గుడిపల్లిపాడు దళితవాడల వద్ద అంబేడ్కర్‌కు నివాళి అర్పించారు.

టీడీపీ కార్యాలయంలో...

నెల్లూరు (వీఆర్సీ): తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో నగర నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అరవ కిశోర్ అధ్యక్షతన అంబేడ్కర్ జయంతి వేడుక నిర్వహించారు. పార్టీ నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ మేల్కొని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, దొడ్డపనేని రాజా నాయుడు, నావూరు శైలేంద్రబాబు, కాకిప్రసాద్, నన్నేసాహెబ్, జాఫర్ షరీఫ్, సాబీర్‌ఖాన్, జగన్‌మోహన్ పాల్గొన్నారు.

● భారతీయ జనతాపార్టీ నాయకులతో భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రధాని నరేంద్రమోదీ కుట్ర చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి కొప్పుల రాజు ఆరోపించారు. వీఆర్సీ కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి ఆయన నివాళులర్పించారు. తాను జిల్లా కలెక్టర్‌గా ఉన్న సమయంలోనే అంబేడ్కర్ విగ్రహావిష్కరణ జరిగిందని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడ్డి, తలారి బాలసుధాకర్ పాల్గొన్నారు.

● నెల్లూరు పార్లమెంటు, రూరల్ వైసీపీ అభ్యర్థులు విజయసాయిరెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నగర మేయర్ స్రవంతి తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బద్దెపూడి రవీంద్ర, స్వర్ణా వెంకయ్య పాల్గొన్నారు.

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విజయకుమార్, యశ్వంత్ సింగ్, బీ శ్రీనివాసులు, మిడతల రమేష్ పాల్గొన్నారు.

● వామపక్షాల నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, మూలం రమేష్, మోహన్ రావు, కత్తి శ్రీనివాసులు, నాగేశ్వరరావు తదితరులు అంబేడ్కర్‌కు నివాళులర్పించారు.

నెల్లూరు(వ్యవసాయం): నెల్లూరు ఏఎంసీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పేర్నేటి కోటేశ్వరరెడ్డి నివాళులర్పించారు.

ప్రజా సంక్షేమమే టీడీపీ లక్ష్యం

● సిటీ అభ్యర్థి పొంగూరు నారాయణ



జైన మందిరంలో హారతి ఇస్తున్న నారాయణ

నెల్లూరు (విద్య), ఏప్రిల్ 14 : ప్రజా సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని, ఇచ్చిన మాట ప్రకారం నెల్లూరును నెంబర్ వన్ సిటీగా మార్చి చూపిస్తానని మాజీ మంత్రి, టీడీపీ నగర ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ తెలిపారు. నగరంలోని 13వ డివిజన్ యలమవారిదిన్నె ప్రాంతంలో ఆదివారం డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో వైసీపీకి చెందిన నేతలు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ జగన్ అరాచకాలను భరించలేక ఎంతోమంది ప్రజలు ప్రశాంతమైన తెలుగుదేశం పార్టీలో చేరుతుండడం సంతోషంగా ఉందన్నారు. మే 13వతేదీన ప్రజలంతా సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, టీడీపీ నాయకుడు దార్ల వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ ఊటుకూరు ఆదిశేషయ్య కుమారుడు ఊటుకూరు చంద్రమోహన్, శీనయ్య, పరుచూరి ప్రభుదాస్, గిరి, తాళ్లపాక అనూరాధ, తానే మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

● మండపాలవీధిలో ఆదివారం నిర్వహించిన జైన్ల ఆత్మీయ సమావేశంలో నారాయణ పాల్గొన్నారు. తొలుత జైన్ దేవాలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జైన్‌లు తమ సంప్రదాయ దుస్తులతో నారాయణను సత్కరించి రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆనం రంగమయూర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

● చంద్రబాబు నాయుడు ప్రజా పరిపాలన అందిస్తే జగన్ అరాచక పాలన సాగించాడని పొంగూరు నారాయణ విమర్శించారు. నగరంలోని 6వ డివిజన్ ఎస్‌బీఎస్ కల్యాణ మండపంలో జరిగిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఆర్య వైశ్యులందరూ ఏకతాటిపై తనకు మద్దతు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీ అనూరాధ, విజేతరెడ్డి, ఆర్యవైశ్య సంఘం నేతలు పాల్గొన్నారు.

● నగరంలోని 3వ డివిజన్‌లో నారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. త్వరలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని, నిరుపేదలకు ఇళ్లు ఇవ్వడంతోపాటు ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేస్తానని హామీ ఇచ్చారు. కాగా, నారాయణ కుమార్తె శరణి 10వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



23వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి కోటంరెడ్డి ఎన్నికల ప్రచారానికి హాజరైన ప్రజలు, మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి

మీ బిడ్డలా ఆదరించారు..
ఈసారి కూడా ఆశీర్వదించండి !



గజమాలతో కోటంరెడ్డిని సత్కరిస్తున్న టీడీపీ కార్యకర్తలు

నెల్లూరు రూరల్, ఏప్రిల్ 14: ఇప్పటి వరకు జరిగిన ప్రతి ఎన్నికల్లోనూ మీరు నన్ను మీ బిడ్డలా ఆదరించారని, ఈ ఎన్నికల్లో కూడా అలాగే ఆశీర్వదించాలని రూరల్ టీడీపీ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నియోజకవర్గ ప్రజ లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన 23వ డివిజన్ పడార్లపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం బాగుపడాలన్నా, రూరల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల న్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి వస్తే అన్నీ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. మీ మనిషిగా ఎప్పుడూ మీకు అందు బాటులో ఉంటానని, మీ కష్టాలను నా కష్టాలుగా భావించి పరిష్కరిస్తానని శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకరరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. టీడీపీ,జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా బరిలోకి దిగిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి రూరల్ నియోజకవర్గ ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ క్రమంలో 23వ డివిజన్‌లోని ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు.

● కష్టాలు తొలగాలంటే టీడీపీ రావాలి..

వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారని, అవన్నీ పోవాలంటే తిరిగి టీడీపీ ప్రభుత్వం రావాలని నెల్లూరు రూరల్ టీడీపీ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం 28వ డివిజన్ ఆర్ఎస్ఎన్ కల్యాణ మండలంలో జరిగిన ఆత్మీయ సమావేశంలోనూ, కిలారి తిరుపతినాయుడు కల్యాణ మండపంలో మాజీ మేయర్ భానుశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలోనూ ఆయన పాల్గొని మాట్లాడారు. చంద్రబాబు సీఎం అయితేనే ఏపీ అన్నిరంగాల్లోనూ అగ్రగామిగా తయారైవుతుందని చెప్పారు. ప్రజలకు మోయలేని భారంగా మారిన ధరల నియంత్రణ ఎన్డీయూ ప్రభుత్వం ఏర్పాటు వల్లే సాధ్యమవుతుందని వెల్లడించారు. అనంతరం ఎంపీఎస్ కల్యాణ మండపంలో బ్రాహ్మ ణులు, బీవీనగర్‌లోని లాయర్ రంగారావు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాలు నిర్వహించగా కోటంరెడ్డి పాల్గొ న్నారు. కాగా మాజీ కౌన్సిలర్ ఊటుకూరు లక్ష్మయ్య, దొరస్వామి, 25వ డివిజన్ బుజ బుజనెల్లూరు కొత్త మస్తానయ్య, తులసిల మిత్ర బృందాలకు శ్రీధర్‌రెడ్డి పచ్చ కండు వాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానిం చారు. ఈ కార్యక్రమాలలో టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
తిరుపతి
జిల్లా వార్తలు
సోమవారం 15 ఏప్రిల్ 2024

చక్రం తిప్పుతున్న
ఫీడ్ మాఫియా

- కుదేలవుతున్న ఆక్వా రైతులు
- క్రాప్ హాలిడే వైపు అడుగులు?



ఆక్వా రంగాన్ని ఫీడ్ మాఫియా పట్టి పీడి స్తోంది. అధికార పార్టీ అండతో రొయ్యల ధరలను తమ గుప్పిట్లో ఉంచుకుని ఆక్వా రైతులను నిలువు దోపిడీ చేస్తోంది. విదేశీ మార్కెట్లో అధిక ధరలుండీ.. కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదేంటని అడిగే ధైర్యం లేక.. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని రైతులు క్రాప్ హాలిడేవైపు అడుగులు వేస్తున్నట్లు సమాచారం. - కోట



విదేశాలకు ఎగుమతి చేయడానికి ఓ బడా కంపెనీ సిద్ధం చేసిన రొయ్య పప్పు

ప్రస్తుతం ఆశాజనకంగా ధరలు

చైనా, యూరప్, అమెరికా దేశాల్లో ప్రస్తుతం రొయ్యల ధరలు ఆశాజనకంగా ఉన్నాయని సమాచారం. అయితే ఇక్కడ మాత్రం ఆ దిశగా కొనుగోళ్లు జరగడం లేదు. వాస్తవానికి వెనామీ రొయ్య ధర 100 కౌంట్ రూ.300-310 పలుకుతుండగా,ప్రస్తుతం రైతుల నుంచి రూ.210 మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. తర్వాత శుద్ధి చేసిన రొయ్య పప్పును విదేశాల్లో కిలో 700 నుంచి 800 రూపాయల వరకు విక్రయించి, సొమ్ము చేసుకుంటున్నట్లు సమాచారం.

మన దేశంలో డాలర్లు పండించేది ఆక్వా రంగమేనని ఒక పక్క చెబుతున్నా..మరో పక్క రొయ్య రైతుల కష్టాలు మాత్రం అంతకంతకూ పెరుగుతూనే ఉన్నాయి. సీడ్ (రొయ్య పిల్ల), ఫీడ్ (రొయ్యల మేతలు), విద్యుత్ చార్జీలు పెరిగిపోతున్నా మంచి ధర వస్తే చాలని సాగు చేస్తుంటే ఫీడ్ మాఫియా దెబ్బకు రైతులు మరింత కుదేలవుతున్నారు. రాష్ట్రంలో ప్రధానంగా 10 ఫీడ్(రొయ్యల మేతలు) కంపెనీలు ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 78 రొయ్యల హేచరీలకు, రైతులకు ఫీడ్‌ను వాయిదా పద్ధతులపై అప్పుగా సరఫరా చేస్తాయి. పంట వచ్చాక రొయ్యలను ఫీడ్ సరఫరా చేసిన కంపెనీలే కొనుగోలు చేస్తుంటాయి. ఇంతవరకు బాగానే ఉన్నా.. రైతుల వద్ద ఉత్పత్తి ఎక్కువగా ఉన్నప్పుడు ఫీడ్ మాఫియా రంగంలోకి దిగుతుంది. విదేశీ మార్కెట్‌లో ధరలు పడిపోయాయంటూ బయ్యర్ల ద్వారా ప్రచారం చేయిస్తుంది.ప్రశ్నించే ధైర్యం లేక రైతులు కూడా వారు చెప్పినట్లే కారు చౌకగా రొయ్యలను ఫీడ్ కంపెనీలకు అప్పజెప్పాల్సి వస్తోంది.

మద్దతు ధర కల్పించాలి



వరి మిగతా పంటలవలే రొయ్యలకు మద్దతు ధర కల్పించాలి. ప్రధానంగా మాఫియా బారి నుంచి రైతులను రక్షించాలి. కుదేలైన ఆక్వా రంగానికి జీవం పోయాలి.

- పల్లెమల్లు విజయసారథి రెడ్డి,
ఆక్వా రైతు, విద్యానగర్, కోట మండలం



అంబేడ్కర్ జయంతి వేడుకలను చిట్టమూరు మండలం సోమసముద్రం గ్రామంలో వైభవంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహం తయారు చేయించి,పుష్పాలతో అలంకరించి చిట్టమూరు నుంచి కొత్తగుంట వరకు ఊరేగించారు.

అంబేడ్కర్ గ్రామోత్సవం

రూ.4.7కోట్ల బంగారం, 27 లక్షల వెండి పట్టివేత

చిల్లకూరు, ఏప్రిల్ 14: బిల్లుల్లేకుండా తరలిస్తున్న బంగారం, వెండి ఆభరణాలను ఆదివారం పట్టుకున్నట్లు సీఐ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. బూదనం టోల్‌ప్లాజా వద్ద వున్న చెక్‌పోస్టులో తనిఖీలు నిర్వహిస్తుండగా నెల్లూరు నుంచి మదనపల్లెకు తరలిస్తున్న జీఆర్‌టీ జ్యువెలరీకి చెందిన బంగారం, వెండిని పరిశీలించామన్నారు. ధృవీకరణపత్రాలు లేకపోవడంతో రూ.4,79,16,247 విలువచేసే 6,986 గ్రాముల బంగారం, రూ. 27,91,879 విలువ చేసే 23,688 గ్రాముల వెండిని సీజ్ చేసి ఆదాయపన్నుశాఖకు అప్పగించామన్నారు.

డెంగీతో బాలిక మృతి



సౌమశ్రీ(పాత చిత్రం)

వరదయ్యపాళెం, ఏప్రిల్ 14:వరదయ్యపాళెం పంచాయతీ వడ్డిపాళేనికి చెందిన ఓ బాలిక డెంగీ జ్వరం తో కన్నుమూసింది. టీడీపీ నాయకుడు బెల్లంకొండ శేఖర్ కుమార్తె అయిన సౌమ్యశ్రీ(15) కొద్దిరోజులుగా డెంగీతో బాధపడుతోంది. శ్రీకాళహస్తిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించడంతో శనివారం తిరుపతిలోని స్విమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం సౌమ్యశ్రీ చనిపోయింది.

ఏడుగురు ఉద్యోగుల సస్పెన్షన్

- సీజ్ చేసిన రూ.35.58లక్షల విడుదల
- 23మంది వలంటీర్ల తొలగింపు:కలెక్టర్

తిరుపతి(కలెక్టరేట్), ఏప్రిల్ 14:ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. డిస్ట్రిక్ గ్రీవెన్స్ త్రీమెన్ కమిటీ ద్వారా 23కేసుల్లో రూ.42.68లక్షల నగదును సీజ్ చేశామని తెలిపారు. అయితే ఈ కేసులన్నింటినీ సమీక్షించి 20 కేసులకు సంబంధించి 35.58లక్షలు సంబంధీకులకు అందజేశామన్నారు.ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన 23మంది వలంటీర్లను తొలగించినట్లు తెలిపారు. రెగ్యులర్ ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యల్లో భాగంగా ఏడుగురిని సస్పెండ్ చేశామన్నారు. ఒకరిపై క్రమశిక్షణా చర్యలకు సిఫార్సు చేయగా మరొకరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. ఏడుగురు కాంట్రాక్టు ఉద్యోగులను సర్వీసు నుంచి తొలగించి ఒకరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు.

వసూల్ రాజా....
జబర్దస్త్ దోపిడీ

శ్రీకాళహస్తి,నగరి ఎమ్మెల్యేలపై షర్మిల ఫైర్



సత్యవేడు సభలో మాట్లాడుతున్న షర్మిల



పుత్తూరు సభలో కాంగ్రెస్ నేతలతో షర్మిల

శ్రీకాళహస్తి/సత్యవేడు/పుత్తూరు అర్బన్, ఏప్రిల్ 14 : శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, నగరి ఎమ్మెల్యే రోజాలపై పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఫైర్ అయ్యారు. ఆదివారం జిల్లా పర్యటనలో భాగంగా ఆమె శ్రీకాళహస్తి, సత్యవేడు, పుత్తూరు పట్టణాల్లో నిర్వహించిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె ఎమ్మెల్యేలపై తీవ్రస్థాయి ఆరోపణలతో విరుచుకుపడ్డారు. శ్రీకాళహస్తి సభలో మాట్లాడుతూ... ఎమ్మెల్యే మధుసూదన రెడ్డి మీకు ఎప్పుడైనా పనికొచ్చాడా? ఏనాడైనా పనులు చేసిపెడుతున్నాడా? అని ప్రశ్నించారు.మీ ఎమ్మెల్యే ఎలా ఉన్నాడని స్థానికులను అడిగితే వసూల్ రాజా అని చెప్పారన్నారు.మొత్తం చెరువులన్నీ దోచేసుకున్నాడట...ఇసుక, మట్టి మాఫియాగా తయారై చెరువులు కూడా ఖాళీ చేసేసాడంట కదా అని వ్యాఖ్యానించారు. కబ్జాల రాజా అంట... ఎక్కడ ఏ భూమి కాజేయాలనే వేటలో ఉంటాడట... ఆఖరికి పేదలకు ఇచ్చిన భూములను కూడా వదల్లేదట మీ ఎమ్మెల్యే అంటూ ఎద్దేవా చేశారు. ఎవరైనా ఎమ్మెల్యే ట్యాక్సు కట్టాల్సిందేనని, లేకుంటే ఏ పరిశ్రమనూ బతకనివ్వడట అని వ్యాఖ్యానించారు.ఈయన దెబ్బకు పరిశ్రమలు మూసుకుని వెళ్లిపోతున్నారట కదా అని ప్రశ్నించారు.ఓట్లు అడగడానికి ఎమ్మెల్యే మళ్ళీ వస్తాడని, డబ్బులు బాగా ఇస్తాడని, ఎంత ఇచ్చినా తీసుకోవాలని, అయితే ఓటు వేసేటప్పుడు మాత్రం ఒకసారి ఆలోచించి వేయాలని కోరారు. ఓటును అమ్ముకుంటే భవిష్యత్తును అమ్ముకున్నట్టేనని, ఆలోచన లేకుండా ఓటు వేస్తే పిల్లలను వారికి బానిసలుగా మార్చినట్టేనని హెచ్చరించారు. శ్రీకాళహస్తిలో అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్ నాయుడిని, ఎంపీ అభ్యర్థి చింతా మోహన్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ ,సీపీఎం నాయకులు జనమాల గురవయ్య, పుల్లయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఆదివారం రాత్రి పుత్తూరు కేఎన్ రోడ్డులోని కాపు వీధి సర్కిల్ వద్ద జరిగిన సభలో మాట్లాడుతూ నగరి నియోజకవర్గానికి నలుగురు మంత్రులని జనం చెబుతున్నారన్నారు. రోజా భర్త, ఆమె ఇద్దరు అన్నలు కూడా మంత్రులేనన్నారు. నియోజకవర్గంలో యథేచ్ఛగా ఇసుక, మట్టి మాఫియా నడిపిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. నగరి నియోజకవర్గానికి రోజా ఎన్నో హామీలిచ్చారని ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. ఒక్క రోజు కూడా నియోజకవర్గం కోసం పనిచేయలేదన్నారు. మళ్ళీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆమేనని, డబ్బులు కూడా ఇస్తారంట అని వ్యాఖ్యానించారు. ఎంత డబ్బు ఇచ్చినా తీసుకోవాలని, అవన్నీ ఇసుక, మట్టి మాఫియా నుంచీ దోచుకున్న డబ్బులేనన్నారు. కానీ ఓటు వేసే ముందు ఆలోచించాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ తనకు ఒక్క అవకాశం ఇస్తే 30 ఏళ్ల సేవ చేస్తానని వాగ్దానం చేశారు.సీపీఐ,సీపీఎం నాయకులు రామానాయుడు,గంగరాజు,డీసీసీ అధ్యక్షుడు భాస్కర్, జగపతి తదితరులు ప్రసంగించారు.సత్యవేడు సభలో షర్మిల మాట్లాడుతూ ఈ నియోజకవర్గానికి ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారట అంటూ వ్యాఖ్యానించారు. అసలు ఎమ్మెల్యే ఉన్నాడా లేడా... కోనేటి ఆదిమూలం కొడుకు షాడో ఎమ్మెల్యే అంట కదా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాలగురవం బాబును, ఎంపీ అభ్యర్థి చింతా మోహన్‌ను గెలిపించాలని కోరారు.







ముస్సిపల్ ఛైర్మన్ శ్రీమంతరెడ్డిని తీసుకెళ్తున్న అనుచరులు

బాహాబాహీకి దిగిన ఇరు వర్గాలను చెదరగొడుతున్న పోలీసులు

శేఖర్ రెడ్డిని పక్కకు తీసుకెళ్తున్న ఎస్ఐ రహీం రెడ్డి

వైసీపీ ప్రచారంలో
బాహాబాహీ

తొలిరోజు ప్రచారంలోనే వర్గవిభేదాలు బట్టబయలు

సూళ్లూరుపేట, ఏప్రిల్ 14 : ఎన్నికల ప్రచారం సాక్షిగా సూళ్లూరుపేట వైసీపీలో ఎమ్మెల్యే అనుకూల, వ్యతిరేక వర్గాలు బాహాబాహీకి దిగాయి. దీంతో గంటపాటు ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు రంగప్రవేశం చేయాల్సి వచ్చింది.సూళ్లూరుపేట పట్టణంలో ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదట బస్టాండు వద్ద గాంధీబొమ్మ నుంచి ప్రారంభించి బజారు ప్రధాన వీధుల్లో ఆర్భాటంగా ప్రచారం నిర్వహించారు.పీర్లచావడి వద్దకు చేరుకొనే మార్గంలో రెండు వర్గాల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి.మున్సిపాలిటీ రోడ్డు సమీపంలో అరుణ్ ఐస్‌క్రీమ్ వద్ద వైసీపీ పట్టణ అధ్యక్షుడు కళత్తూరు శేఖర్ రెడ్డి, నాగేశ్వరస్వామి ఆలయ ఛైర్మన్ చెన్నారెడ్డి సుబ్రమణ్యం రెడ్డి (స్వామిరెడ్డి) ఉండగా ఎన్‌డీసీసీబీ ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి వర్గీయులు అక్కడకు చేరుకొని గొడవకు దిగారు. మాటామాట పెరిగి తీవ్ర వాగ్వాదాలు చోటు చేసుకొన్నాయి.తోపులాటలు, అరుపులతో గందరగోళం నెలకొంది. అదే సమయంలో రాళ్లు కూడా రువ్వినట్లు శేఖర్ రెడ్డి వర్గీయులు ఆరోపిస్తున్నారు. దీంతో ఇరు వర్గాల నడుమ తోపులాటలు చోటు చేసుకోవడం ఉద్రిక్త పరిస్థితికి దారితీసింది. పీర్లచావడి నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు రెండు వర్గాలూ తోపులాడుకున్నాయి.సీఐ మధుబాబు, ఎస్ఐ రహీం రెడ్డి అక్కడకు చేరుకొని సర్దిచెప్పి ఇరు వర్గాలను చెదరగొట్టారు. ముందు ప్రచార రథంలో ఉన్న ఎమ్మెల్యే సంజీవయ్య, ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి ఈ విషయాన్ని తెలుసుకొని ప్రచారాన్ని నిలిపివేసి శేఖర్ రెడ్డి, మున్సిపాలిటీ ఛైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డిలకు నచ్చజెప్పి ప్రచార రథాన్ని గాండ్ల వీధి వైపు తీసుకెళ్లారు. అనంతరం అందరూ మున్సిపాలిటీ కార్యాలయం వెనుక వైపునకు చేరుకొని నచ్చజెప్పే ప్రయత్నాలు చేశారు. కాగా ప్రచారంలో వైసీపీ నాయకుల అత్యుత్సాహంపై విమర్శలొచ్చాయి. భారీ ర్యాలీ, డీజే సౌండ్‌లతో కార్యకర్తలు చిందులు వేస్తూ బజారు వీధుల్లో రాత్రి 8 గంటల వరకు హంగామా సృష్టించారు. దీంతో బాపూజీ వీధి, వినాయకుడి గుడి సెంటర్ వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

మా గ్రామంలోకి రావొద్దు
వైసీపీ అభ్యర్థిని అడ్డుకున్న కళత్తూరు దళితులు



ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్ కారును అడ్డగిస్తున్న కళత్తూరు దళితులు

కేవీబీపురం, ఏప్రిల్ 14 : ఎన్నికల ప్రచారంలో సత్యవేడు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్‌కు చేదు అనుభవం ఎదురైంది. ఆదివారం ఉదయం ఆదవరం, వేమలపూడి, ఎస్ఎల్‌పురం గ్రామాల్లో ప్రచారం పూర్తి చేసుకుని కళత్తూరుకు వెళుతుండగా కళత్తూరు దళితవాడకు చెందిన వైసీపీ నాయకులు రాజేష్ కారును అడ్డగించారు.తమ గ్రామానికి వైసీపీ ప్రభుత్వంలో ఏం మేలు చేశారని ఓట్లడగడానికి వస్తున్నారని ప్రశ్నించా రు.పెద్దఎత్తున నినాదాలు చేస్తూ గోబ్యాక్ గోబ్యాక్ అంటూ గ్రామస్థులు అరవడం మొదలుపెట్టారు.ఎంపీపీ భర్త నందకుమార్‌ను,మండల వైసీపీ అధ్యక్షుడు గవర్ల కృష్ణయ్యను దుర్భాషలాడారు. గ్రామంలోకి రానివ్వండి... మాట్లాడుకుందామని రాజేష్ నచ్చజెప్పినా ప్రజలు వినలేదు.స్థానిక నాయకులపై ఉన్న కక్షతో కొందరు గ్రామస్థులు ఎమ్మెల్యే అభ్యర్థిని రానివ్వలేదని సమాచారం. ఒక వర్గం వారు రావాలని, మరో వర్గం వారు వద్దని నినాదాలు చేస్తూ గొడవ సృష్టించారు.ఈ విషయం తెలుసుకున్న పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాలనూ చెదరగొట్టారు.దీంతో వచ్చిన దారినే ఎమ్మెల్యే అభ్యర్థి, నాయకులు వెనుదిరగాల్సివచ్చింది.నిజానికి పెరిందేశం గ్రామంనుంచీ ఎన్నికల ప్రచారం ప్రారంభించాలనుకున్నారు. అయితే అక్కడి ప్రజలు అడ్డగిస్తారని ముందే తెలుసుకోవడంతో ఆదవరం నుంచీ ప్రచారాన్ని మొదలుపెట్టారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

గూడూరు అర్బన్, ఏప్రిల్ 14: గుర్తుతెలియని మృతదేహం ఒకటి లభ్యమైందని పోలీసులు తెలిపారు. గూడూరు-వెంకటగిరి మార్గంలో గోగినేనిపురం సమీపంలో రోడ్డుపక్కన 54 ఏళ్ల వయసున్న ఓ వ్యక్తి సుమారు నాలుగు రోజుల కిందట మృతి చెంది ఉన్నాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలాని చేరుకుని పరిశీలించగా.. శరీరం ఉబ్బిపోయి గుర్తుపట్టేందుకు వీల్లేకుండా ఉంది. నల్ల చొక్కా, నల్ల ప్యాంటు ధరించి ఉన్నాడని రూరల్ ఎస్‌ఐ మనోజ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

కల్వర్టు మరమ్మతులు పూర్తయ్యేదెప్పుడు?


కల్వర్టు వద్ద ఇరుక్కున్న భారీ వాహనం

నాయుడుపేట టౌన్, ఏప్రిల్ 14: నాయుడుపేట - పాత వెంకటగిరిరోడ్డు వద్ద కల్వర్టుకు మరమ్మతులు జరుగుతూనే ఉన్నాయి. ఈ మార్గం ద్వారానే మేనకూరు సెజ్‌లోని పరిశ్రమలకు భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఆదివారం సాయంత్రం కూడా సెజ్‌కు వెళ్లే భారీ వాహనం ఒకటి కల్వర్టు వద్ద ఇరుక్కోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. ఇకనైనా త్వరగా కల్వర్టు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

యోగివేమనకు పూలంగిసేవ



గూడూరు అర్బన్, ఏప్రిల్ 14: నెల్లటూరు గ్రామంలోని యోగివేమన ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం


కరపత్రాలతో సూళ్లూరుపేట అగ్నిమాపక సిబ్బంది

సూళ్లూరుపేట, ఏప్రిల్ 14: అగ్నిమాపక వారోత్సవాలను ఆదివారం సూళ్లూరుపేట అగ్నిమాపక కార్యాలయ ఆవరణలో ప్రారంభించారు. అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన కరపత్రాలను అగ్నిమాపక అధికారి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో పట్టణవాసులకు సిబ్బంది పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాద సమయంలో రెస్క్యూ చేస్తూ ప్రాణాలు కోల్పోయిన సిబ్బందికి నివాళి అర్పించారు.

కోట: అగ్నిమాపక కేంద్రంలోనూ అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. పాఠశాలల విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక అధికారి హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

'ఒలంపియాడ్'లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



వెంకటగిరి టౌన్, ఏప్రిల్ 14: ఒలంపియాడ్ ఫలితాల్లో వెంకటగిరిలోని శ్రీచైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపారని ఏజీఎం శ్రీకాంత్ తెలిపారు. దీంతో ఆదివారం వారికి బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ పరంధామయ్య, నిరంజన్, నరేష్, ఉమామహేశ్వరి, రమ్య సాయి, ఏవో రమణ తదితరులు పాల్గొన్నారు.

గూడలిలో విమానోత్సవం



కోట, ఏప్రిల్ 14: గూడలిలోని కామాక్షిదేవి సమేత సంఘమేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం విమానోత్సవం జరిగింది. అంతకుముందు కామాక్షిదేవి, సంఘమేశ్వరుడి ఉత్సవర్లను పురవీధుల్లో ఊరేగించారు.

పేద మహిళకు చేయూత



కోట, ఏప్రిల్ 14: తమిళనాడుకు చెందిన ఒంటరి పేద మహిళ సుమతికి నగదు, ఫల సరుకుల (రూ.10వేల విలువైనవి)ను ఆదివారం శ్రీసీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో వితరణ చేశారు. విద్యానగర్ సత్యనారాయణస్వామి దేవస్థానంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర పరిశీలకులు తిరుమలశెట్టి కోటేశ్వరరావు, హేమంత్‌కుమార్‌శర్మ, సుబ్రహ్మణ్యం శర్మ, రూపేష్‌కుమార్, శేషాద్రి శర్మ, వెంకటేశ్వర్లు, విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీరామ నవమి ఉత్సవాలు



సూళ్లూరుపేట, ఏప్రిల్ 14: సూళ్లూరుపేటలోని బాలాంజనేయస్వామి ఆలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం బాలాంజనేయస్వామి విశ్వామిత్ర యాగ సంరక్షణ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అదే విధంగా బ్రాహ్మణ వీధిలో ఉన్న సీతారాముల ఆలయంలో వసంత నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా స్వామివారు బలరాముడిగా భక్తులకు దర్శనమిచ్చారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

బుచ్చినాయుడుకండ్రిగ, ఏప్రిల్ 14: మండలంలోని ఆలత్తూరు, పల్లమాల గ్రామాల్లోని కాళంగినది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను ఎస్‌ఐ వెంకటనరసింహ పట్టుకున్నారు. ఆయన మాట్లాడుతూ మండలంలో ఇసుకు రీచ్‌లకు అనుమతులు లేవన్నారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

మద్యం స్వాధీనం..ఒకరి అరెస్టు

తొట్టంబేడు, ఏప్రిల్ 14: శ్రీకాళహస్తి మండలంలోని దొడ్లమిట్ట వద్ద అక్రమంగా మద్యం విక్రయిస్తున్న శేఖర్(26)ను అరెస్టు చేసి నట్లు శ్రీకాళహస్తి రూరల్ సీఐ అజయ్ తెలిపారు. అతడి వద్ద 20 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

తిరుపతి ఉప విద్యాశాఖాధికారిగా బాలాజి

తిరుపతి(విద్య), ఏప్రిల్ 14: తిరుపతి ఉప విద్యాశాఖాధికారిగా ప్రస్తుత తిరుపతి అర్బన్ మండల విద్యాశాఖాధికారి కె. బాలాజీని నియమించారు. ఆ మేరకు స్కూల్ ఎడ్యుకేషన్ కడప రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. తిరుపతి డిప్యూటీ డీఈవో స్థానం కొన్ని రోజులుగా ఖాళీగా ఉంది. పరిపాలనాపరంగా సమస్యలు తలెత్తుతుండడంతో సీనియారిటీ ప్రకారం ఫ్యాకల్టీ అడ్వైజరీ కమిటీ సూచన మేరకు బాలాజీని నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ప్రయాణికుల భద్రతే లక్ష్యం

తిరుపతి సెంట్రల్, ఏప్రిల్ 14 : ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా రైల్వే ఉద్యోగులు విధులు నిర్వహించాలని, అదే సమయంలో ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ సేఫ్టీ అధికారి చంద్రశేఖర్, స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ ఆదేశించారు. రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రైళ్ల పార్కింగ్, షంటింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. స్టేషన్‌లో జరుగుతున్న ఆధునికీకరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రయాణికులకు అసౌకర్యం కలుగకుండా జాగ్రత్త పాటించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎంఆర్ చిన్నప్పరెడ్డి, స్టేషన్ మాస్టర్లు, పాయింట్‌మెన్స్ విద్యుత్, మెకానికల్ అధికారులు పాల్గొన్నారు.

జగన్ డ్రామాలను ప్రజలు నమ్మరు: నెలవల

నాయుడుపేట టౌన్, ఏప్రిల్ 14: మొన్న కోడి కత్తికేసు, నిన్న రాయితో దాడి వంటి జగన్ డ్రామాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని సూళ్లూరుపేట టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో టీడీపీ అభ్యర్థి నెలవల విజయశ్రీతో కలసి ఆదివారం మీడియాతో మాట్లాడారు. సీఎం జగన్ ఎన్నికలు సమీపిస్తున్నాయంటే ఏదో ఒక డ్రామాతో ప్రజలను మోసం చేసేందుకు ఎత్తుగడలు వేస్తున్నాడని మండిపడ్డారు. వీరివెంట టీడీపీ నాయకులు శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, రఫీ, విజయకుమార్‌నాయుడు, శోభన్‌నాయుడు తదితరులున్నారు.

'ఎన్‌ఐఏతో విచారణ చేపట్టాలి'

గూడూరు అర్బన్: సీఎం జగన్‌పై జరిగిన దాడిపై ఎన్‌ఐఏతో విచారణ చేపట్టి నిజాలు నిగ్గుతేల్చాలని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ డిమాండ్ చేశారు. ఇది కూడా కోడికత్తి డ్రామాలాంటి జగన్నాటకమేనన్నారు. ఎన్ని డ్రామాలు వేసినా.. రానున్నది చంద్రన్న పాలననేనని ఆదివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

కారు, బైక్ ఢీ: విద్యార్థికి తీవ్రగాయాలు

కోట, ఏప్రిల్ 14: కారు, బైక్ ఢీకొన్న సంఘటనలో ఓ విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. వెంకన్నపాళెంకు చెందిన నివాస్ బైక్‌లో ఆదివారం కోటవైపు వెళ్తున్నాడు. కోట నుంచి ఓ కారు వాకాడు వైపు వెళ్తూ వీరారెడ్డిసత్రం వద్ద బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నివాస్‌కు తీవ్రగాయాలవగా, కుటుంబీకులు చికిత్స నిమిత్తం చెన్నైకి తరలించారు.

అరాచక పాలన సాగిస్తున్న వైసీపీని గద్దె దించాలి : పాశిం


టీడీపీలో చేరినవారితో మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ →

గూడూరు, ఏప్రిల్ 14: రాష్ట్రంలో అరాచకపాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం టీడీపీ కార్యాలయంలో మండలంలోని కొమ్మనేటూరు గ్రామానికి చెందిన పలువురు టీడీపీలో చేరడంతో వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. వెంకటేశ్వర్లురాజు, సురేష్‌రెడ్డి, అమరేంద్ర, గుండాల లీలావతి, పిట్టి నాగరాజు, అంకయ్య, పొందయ్య, వెంకటరమణమ్మ, సుబ్బరాయుడు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించండి: కురుగొండ్ల

దక్కిలి, ఏప్రిల్ 14: రాష్ట్రాన్ని అడ్డంగా దోచుకున్న సీఎం జగన్ రెడ్డిని ప్రజలు ఈ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం దక్కిలి మండలం దేవునివెల్లంపల్లి గ్రామంలో వైసీపీకి చెందిన పలువురు నాయకులు మాజీ జడ్పీటీసీ ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు ఆధ్వర్యంలో టీడీపీలో చేరడంతో వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగన్ సీఎం అయ్యాక వ్యవస్థలన్నీ నాశనం చేశారని ఆరోపించారు. తన కుమార్తె లక్ష్మీసాయిప్రియను వెంకటగిరి ఎమ్మెల్యేగా, తిరుపతి ఎంపీగా వరప్రసాద్‌ని గెలిపించాలని కోరారు. నాయకులు పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి, దక్కిలి భాస్కరరెడ్డి, పెంచలరెడ్డి, పీపీ చౌదరి, చింతమాను పెంచలయ్య, మునెయ్య, అయ్యపరెడ్డి, శ్రీరాములు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.


టీడీపీలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

కల్తీ మద్యంతో జనం ఉసురుతీస్తున్న జగన్

- సూళ్లూరుపేట టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం


వైసీపీ నుంచి టీడీపీలోని చేరిన వారితో నెలవల, విజయశ్రీ

దొరవారిసత్రం, ఏప్రిల్ 14: డబ్బే సంపాదన లక్ష్యంగా.. కల్తీ మద్యంతో జనం ఉసురును సీఎం జగన్ తీస్తున్నారని సూళ్లూరుపేట టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. దొరవారిసత్రం మండలం నెల్లూరుపల్లి పంచాయతీలో ఆదివారం టీడీపీ అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీతో కలసి ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు వేమసాని శ్రీనివాసులునాయుడు ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన దాదాపు 45 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ కన్వీనర్ ఉయ్యాల ప్రవీణ్, 786 రఫీ, జక్కరయ్య, మనోహర్ రెడ్డి, వేమసాని శోభన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలోని అరాచక శక్తులపై ఉక్కుపాదం మోపుతాం

- తిరుపతి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్


తిరుపతి మున్సిపల్ పార్కులో ఓటర్లకు వరప్రసాద్ వందనం

తిరుపతి (ఉపాధ్యాయనగర్)/ శ్రీకాళహస్తి, ఏప్రిల్ 14: వైసీపీలోని అరాచక శక్తులపై త్వరలో ఏర్పడే బీజేపీ, టీడీపీ, జనసేన ప్రభుత్వంలో ఉక్కుపాదం మోపుతామని తిరుపతి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ స్పష్టం చేశారు. ఆదివారం ఉదయం తిరుపతి మున్సిపల్ పార్కులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానికులతో మాట్లాడి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్కు అభివృద్ధికి తాను ఎంపీగా ఉన్న సమయంలో ఎంతో కృషి చేశానన్నారు. మరోసారి తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానంటూ హామీ ఇచ్చారు. అక్కడినుంచి కేటీరోడ్డు మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు ప్రచారం చేశారు. అక్కడ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగం దేశానికి దిక్సూచి వంటిదని కొనియాడారు. అక్కడ కొద్దిసేపు స్థానికులతో మాట్లాడారు. ఉమ్మడి కూటమి అభ్యర్థులను గెలిపించాలంటూ కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి కొల్లూరి లక్ష్మి, నేతలు యుగంధర్, దామోదర్, మోహన్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి

బీజేపీ, టీడీపీ, జనసేన ఉమ్మడి కూటమి అభ్యర్థులను గెలిపించాలని వరప్రసాద్ అభ్యర్థించారు. ఆదివారం శ్రీకాళహస్తి టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైసీపీలో తాను ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నానని, అందుకే బీజేపీలో చేరానన్నారు. బొజ్జల మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని చెప్పారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు, పట్టణ అధ్యక్షుడు విజయకుమార్, కోశాధికారి కంటా రమేష్ తదితరులు పాల్గొన్నారు.


బొజ్జల సుధీర్‌రెడ్డితో వెలగపల్లి ఆలింగనం

సర్వేపల్లి: సర్వేపల్లిలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచార సభలోనూ వెలగలపల్లి వరప్రసాద్ పాల్గొన్నారు.

తిరుమల ఘాట్‌లో అదుపు తప్పిన కారు



తిరుమల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : తిరుమల మొదటి ఘాట్‌లో ఆదివారం ఓ కారు అదుపుతప్పి క్రాష్ బారియర్‌ను ఢీకొంది. భక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. మహారాష్ట్రకు చెందిన ఐదుగురు భక్తులు శ్రీవారి దర్శనం ముగించుకుని ఉదయం తిరుమల నుంచి తిరుగు ప్రయాణమయ్యారు. 9వ మలుపు వద్ద కారు అదుపుతప్పి కుడివైపునున్న క్రాష్ బారియర్‌ను ఢీకొట్టింది. ముందు భాగం ధ్వంసమైంది. కాగా, కారులోని భక్తులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. ముందు టైర్ పగిలిపోవడంతో ప్రమాదం జరిగిందని తెలిపారు.

ప్రజాస్వామ్యం బలపడాలి : హర్యానా గవర్నర్

తిరుమల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : ప్రజాస్వామ్యం బలపడాల్సిన అవసరముందని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఆయన ఆదివారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఓటరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. దేశ సమైక్యతలో, రెండు రాష్ట్రాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ధర్మప్రచారం, సనాతన ధర్మ పరిరక్షణకు టీటీడీ మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.

వెంకన్న సేవలో వంటలక్క



తిరుమల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : 'కార్తీకదీపం' సీరియల్‌తో వంటలక్కగా పేరుపొందిన బుల్లితెర నటి ప్రేమి విశ్వనాథ్ ఆదివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయం వెలుపల ఆమెను చూసేందుకు పలువురు మహిళలు ఆసక్తి చూపారు. దగ్గరికెళ్లి పలకరించి ఫొటోలు దిగారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.97 కోట్లు

తిరుమల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.97 కోట్లు లభించింది. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ శనివారం లెక్కించి ఆదివారం ప్రకటించింది. శనివారం 82,139 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 39,849 మంది తలనీలాలు సమర్పించారు.

బెదిరించిన ఇద్దరిపై కేసు నమోదు

నాయుడుపేట టౌన్, ఏప్రిల్ 14: తనను బెదిరించారని రాజగోపాలపురంలో దుకాణం నిర్వహిస్తున్న శంకర్ ఫిర్యాదు మేరకు ఇద్దరిపై ఆదివారం కేసు నమోదు చేసినట్లు అర్బన్ సీఐ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. శంకర్‌కు, గోపీనాయుడు మధ్య మనస్పర్థలు ఉన్నాయి. ఈ క్రమంలో శంకర్ దుకాణంలో ఉండగా.. గోపీనాయుడు, పండు అనే ఇద్దరు వచ్చారు. దుకాణంలోకి చొరబడి శంకర్‌ను బెదిరించి, అసభ్యకరంగా మాట్లాడారని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

సత్యకుమార్‌కు సన్మానం



నాయుడుపేట, ఏప్రిల్ 14: బీజేపీ జాతీయ కార్యదర్శి, ధర్మవరం బీజేపీ, టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి సత్యకుమార్‌ను ఆదివారం నాయుడుపేట బీజేపీ నాయకులు కలసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీసెల్ మాజీ కార్యదర్శి బొల్లకాయల విజయభాస్కర్, జిల్లా కార్యదర్శి ఆశా చెంచుకృష్ణయ్య, దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, ఆరూరు సుధాకర్, యనమల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో 17న శ్రీరామనవమి ఆస్థానం

తిరుమల ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి ఆలయంలో ఈనెల 17వ తేదీన శ్రీరామనవమి ఆస్థానం ఘనంగా నిర్వహించనున్నారు. సాయంత్రం శ్రీరాముడు హనుమంత వాహనంపై మాడవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. 18వ తేదీ శ్రీరామపట్టాభిషేకం నిర్వహిస్తారు. శ్రీరామనవమి సందర్భంగా 17వ తేదీ ఉదయం 9 నుంచి 11 గంటల వరకు రంగనాయకుల మండపంలో సీతారామలక్ష్మణ సమేత హనుమంత స్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు హనుమంత వాహన సేవ ఉంటుంది. రాత్రి 9 నుంచి 10 గంటల మధ్య ఆలయంలోని బంగారు వాకిలి వద్ద శ్రీరామనవమి ఆస్థానాన్ని వేడుకగా నిర్వహిస్తారు. ఈ కారణంగా సహస్ర దీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. 18న రాత్రి 8 నుంచి 9 గంటల మధ్య శ్రీరామపట్టాభిషేకం నిర్వహిస్తారు.

తిరుమలేశుడి సేవలో శ్రీలంక గవర్నర్


సెంథిల్ తొండమాన్

తిరుమల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): శ్రీలంక గవర్నర్ సెంథిల్ తొండమాన్ ఆదివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో ఆలయంలోకి వెళ్లిన ఆయన ముందుగా ధ్వజస్తంభానికి మొక్కుకుని తర్వాత గర్భాలయంలోని మూలమూర్తిని దర్శించుకున్నారు. అనంతరం సెంథిల్‌కు రంగనాయక మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేయగా అధికారులు లడ్డూప్రసాదాలు అందజేశారు. ప్రకాశం జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి కూడా శ్రీవారిని దర్శించుకున్నారు.

ఆదర్శనీయుడు అంబేడ్కర్ / వాడవాడలా బాబా సాహెబ్ జయంతి వేడుకలు

గూడూరు, ఏప్రిల్ 14: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన ఆదర్శనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. ఆదివారం టీడీపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాశింతోపాటు నాయకులు పాల్గొన్నారు. ● జనసేన కార్యాలయంలో, విశ్రాంత ఉద్యోగుల భవనంలో, టవర్‌క్లాక్, పాతబస్టాండు సెంటర్లలో, చెన్నూరులోనూ వేడుకలు జరిగాయి.

నాయుడుపేట టౌన్: పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగిన వేడుకల్లో సూళ్లూరుపేట టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, అభ్యర్థి నెలవల విజయశ్రీ, నాయకులు పాల్గొన్నారు. బామ్‌సెఫ్ ఆధ్వర్యంలో గాంధీమందిరంనుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.

బాలాయపల్లి: టీడీపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మండల అధ్యక్షుడు రాయి మస్తాన్ నాయుడు, నాయకులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట: టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. అనంతరం సత్యసాయి కల్యాణ మండపంలో జరిగిన సమావేశంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం, మాజీ మంత్రి పరసా వెంకటరత్నం పాల్గొన్నారు. నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి, శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ● ఆర్టీసీ బస్టాండు వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి మాజీ ఎంపీ నెలవల, ఏడీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రబోతు సుబ్రహ్మణ్యం, తదితరులు పుష్పాంజలి సమర్పించారు.

నాయుడుపేట రైల్వేస్టేషన్‌లో అంబేడ్కర్ చిత్రపటం ఏర్పాటు



నాయుడుపేట: రైల్వేస్టేషన్‌లోని టిక్కెట్ కౌంటర్ వద్ద సూపరింటెండెంట్ చింతపూడి చిరంజీవి ఆధ్వర్యంలో ఐదడుగుల అంబేడ్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. న్యాయవాది పేర్నాటి వెంకటేశ్వర్లు, చిగురువాడ పద్మనాభం, మునగాల కృష్ణారావు, మనోహర్, పి. రామకృష్ణ, పి. జోసెఫ్, డీవీ కృష్ణయ్య, మీరయ్య పాల్గొన్నారు.

వెంకటగిరి: పట్టణ పరిధిలోని కాంపాళెం వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మీసాయిప్రియతో కలిసి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పుష్పాంజలి సమర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద ఆర్యవైశ్య సంఘ నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కొండేపాటి గంగాప్రసాద్, పులికొల్లు రాజేశ్వరావు, బీరం రాజేశ్వరావు, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

వెంకటగిరిటౌన్: క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి అంబేడ్కర్ ధర్మాపోరాట సమితి నాయకులు శంకర్, శ్రీనివాసులు తదితరులు పుష్పాంజలి సమర్పించారు.

తడ: అంబేడ్కర్ విగ్రహానికి పుష్పాంజలి సమర్పించిన వారిలో టీడీపీ నాయకులు బొమ్మన పళణి, మల్లికార్జున, జయపాల్, ఏకాంబరం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పెళ్లకూరు: తహసీల్దార్ ప్రసాద్‌రావు, ఎంపీడీవో అన్నపూర్ణరావు, వెలుగు ఏపీఎం మునిరాజయ్య తదితరులు తమ కార్యాలయాల్లో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

వాకాడు: మండలంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. సెబ్ సీఐ దేవర శ్రీనివాసులు, తెలుగుయువత అధికార ప్రతినిధి కుంచం దయాకర్, తదితరులు పాల్గొన్నారు.


అంబేడ్కర్ చిత్రపటంతో గ్రామోత్సవం

చిల్లకూరు: అంబేడ్కర్ విగ్రహానికి స్థానికులతో కలిసి జనసేన నాయకులు తీగల చంద్రశేఖర్, పేటేటి చంద్రనీల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేడ్కర్ చిత్రపటంతో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. గోపి, సురేష్‌బాబు, రాధయ్య, మస్తాన్, లోకేష్, సాయి, సుబ్రమణ్యం, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు. ఉడతావారిపల్లి, ఏరూరు, గూడూరు రైల్వేస్టేషన్‌లోనూ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

చిట్టమూరు: సోమసముద్రంలో యువకులు ఆదివారం అంబేడ్కర్ విగ్రహాన్ని ఊరేగించారు. చిట్టమూరు, కొత్తగుంట వరకు ఈ ఊరేగింపు సాగింది. సంపత్‌బాబు, చిన్నారావు, వెంకటేశ్వర్లు, రమణయ్య పాల్గొన్నారు.

కోట: బస్టాండు సెంటర్ వద్ద టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మురళి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో నాయకులు పాల్గొన్నారు. అలాగే బీజేపీ ఆధ్వర్యంలోనూ, తిన్నెలపూడిలో ఏడీపీఎస్ ఆధ్వర్యంలోనూ సంబరాలు జరిగాయి.

సూళ్లూరుపేట: సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్)లోని బ్రహ్మప్రకాష్ హాలులో ఆదివారం అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో షార్ గ్రూపు డైరెక్టర్ గోపికృష్ణ, డిప్యూటీ డైరెక్టర్ సెంథిల్ కుమార్, సయ్యద్ హమీద్, శంకరన్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.





నివాళి : గూడూరులో పాశిం సునీల్‌కుమార్, నాయుడుపేటలో నెలవల, విజయశ్రీ, టీడీపీ నాయకులు, షార్‌లో ఉద్యోగులు - కాంపాళెం వద్ద జరిగిన వేడుకల్లో మాట్లాడుతున్న కురుగొండ్ల రామకృష్ణ